www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
24 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:351

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## అత్యంత ఆదరణీయ సంస్థగా వాసవి గ్రూప్

ప్రముఖ నిర్మాణ సంస్థ వాసవి గ్రూప్ ప్రాజెక్టులకు అనూహ్యస్పందన వస్తోంది. నగర నాలుగు వైపులా హైరైజ్ ప్రాజెక్టులతో దూసుకుపోతున్న ఈ సంస్థ పలు అవార్డులను గెలుచుకుంటుంది. తాజాగా టైమ్స్ గ్రూప్ బిజినెస్ అవార్డులను సొంతం చేసుకుంది. వాల్యూ గోల్డ్ ఎమర్జింగ్ బ్రాండ్ సంస్థగా నిలవగా, ఎల్బీనగర్ కేంద్రంగా వాసవి గ్రూప్ నిర్మిస్తున్న ఆనంద నిలయం ఐకానిక్ ప్రాజెక్టు అవార్డు వరించింది. అదేవిధంగా నగరంలోని అన్ని ప్రముఖ బిల్డర్లకు గట్టి పోటీనిస్తూ మోస్ట్ ప్రిఫెర్డ్ బిల్డర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును కూడా దక్కించుకుంది. నిర్మాణరంగంలో తనదైన శైలి ప్రాజెక్టుల నిర్మిస్తూ విశ్వసనీయమైన కంపెనీగా ఎదుగుతున్న వాసవి గ్రూప్ కు వచ్చిన అవార్డులను డైరెక్టర్లు అభిషేక్ చందా, సౌమ్య చందా అందుకున్నారు.



## తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి

- 350 కోట్ల రూపాయలను పెట్టుబడి పెడుతున్న సింటెక్స్
- అందుబాటులోకి రానున్న 1000 ఉద్యోగాలు
- ఈ నెల 28 తేదిన కంపెనీ తయారీ ప్లాంట్ శంఖుస్థాపన కార్యక్రమం
- కంపెనీ పెట్టుబడిని అహ్వానించిన మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,విశాలభారతి:**


తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానున్నది. సింటెక్స్ కంపెనీ రాష్ట్రంలో 350 కోట్ల రూపాయల పెట్టుబడిని పెట్టనున్నది. వెల్ స్పన్ గ్రూప్ కంపెనీ భాగస్వామిగా ఉన్న సింటెక్స్ తన తయారీ యూనిట్ కోసం 350 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెడుతున్నది. ఈ పెట్టుబడి ద్వారా సుమారు 1000 ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. రంగారెడ్డి జిల్లా చందన్వల్లిలో సింటెక్స్ తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయబోతున్నది. ఈ తయారీ కేంద్రం నుంచి సింటెక్స్ వాటర్ ట్యాంకులను, ప్లాస్టిక్ పైపులను, ఆటో కాంపోనెంట్స్ మరియు ఇతర పరికరాలను తయారు చేయబోతున్నది. ఈ కంపెనీ తయారీ ప్లాంట్ శంఖుస్థాపన కార్యక్రమం ఈ నెల 28 తేదిన జరగనున్నది. వెల్ స్పన్ కంపెనీ చైర్మన్ బికె గోయెంకా, మంత్రి కె.తారక రామారావు ఈ కార్యక్రమానికి హజరు కానున్నారు.
ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో భారీగా పెట్టుబడి పెట్టి విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వెల్ స్పన్ గ్రూప్ తెలంగాణ రాష్ట్రంలో మరింత విస్తరించనున్నడం పట్ల మంత్రి కే. తారక రామారావు హర్షం వ్యక్తం చేశారు. వెల్ స్పన్ గ్రూప్ భాగస్వామిగా ఉన్న సింటెక్స్ కంపెనీ తెలంగాణ రాష్ట్రంలో అదనంగా 350 కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెడుతున్నందుకు కంపెనీకి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన

..మిగతా | 2 | లో

## 60 మందితో కాంగ్రెస్ తొలిజాబితా?

..మిగతా | 3 | లో

- అభ్యర్థులపై క్లారిటీకొచ్చిన స్క్రీనింగ్ కమిటీ
- మాణిక్‌రావు థాక్రేతో రేవంత్‌రెడ్డి కీలక భేటీ
- రెండు విడతల్లో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల
- త్వరలోనే తొలి జాబితాను వెల్లడిస్తామని వెల్లడి
- అభ్యర్థుల ఎంపికలో కీలకంగా సునీల్ కనుగొలు సర్వే
- కొందరు నేతలకు నియోజకవర్గాల కేటాయింపులో రాని క్లారిటీ







# మళ్లీ గ్రూప్-1 రద్దు

### మళ్లీ నిర్వహించాలని హైకోర్టు ఆదేశం
### బయోమెట్రిక్ వివరాలు తీసుకోలేదని ఆగ్రహం
### హాల్ టికెట్ నంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్లపై ప్రశ్న
### డివిజన్ బెంచ్‌కు వెళ్లే ఆలోచనలో టీఎస్‌పీఎస్సీ
### ఆందోళనలో 2.32 లక్షల మంది విద్యార్థులు

**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను హైకోర్టు మళ్లీ రద్దు చేసింది. TSPSC ఈ ఏడాది జూన్ 11న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షను హైకోర్టు రద్దు చేసింది. గ్రూప్ 1 పరీక్షల్లో బయోమెట్రిక్ వివరాలు తీసుకోలేదని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో కీలక తీర్పు వెలువడించింది. హాల్ టికెట్ నంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్ ఇచ్చారని అభ్యర్థులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం గ్రూప్ 1 పరీక్షను రద్దు చేస్తూ ఆదేశాలిచ్చింది. పరీక్షను మళ్లీ నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీని ఆదేశించింది. గతేడాది గ్రూప్ 1 పరీక్షను పేపర్ లీకేజీ కారణంగా పరీక్షను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జూన్‌లో మరోసారి ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించగా.. మళ్లీ రద్దు చేస్తున్నట్లు హైకోర్టు ఆదేశాలిచ్చింది. టీఎస్‌పీఎస్సీ గ్రూప్ 1

..మిగతా | 2 | లో



## కేసీఆర్ పాలనలో అన్నీ లీకేజీలే

- ప్రభుత్వం చేతగానితనానికి గ్రూప్ 1 రద్దు నిదర్శనం
- పరీక్షల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- ప్రభుత్వానికి సిగ్గుంటే తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
- నిరుద్యోగుల జీవితాలతో ఆడుకునే అధికారం ఎక్కడిదని ప్రశ్నించిన రేవంత్ రెడ్డి

2 లో



## టీఎస్పీఎస్సీ పేపర్లు అమ్ముకున్న గజదొంగ కేసీఆర్

2 లో

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్
- టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యులను బర్తరఫ్ చేయాలి
- గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించాలని పిలుపు

## స్వరాష్ట్రంలో పెద్ద కొలువులేవి దొర?



- 2 సార్లు గ్రూప్–1 స్థాయి పరీక్ష రద్దు దేశంలోనే మొదటిసారి!
- వైఎస్ఆర్టీపీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల

2 లో



## టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే రద్దుచేయ్యాలి

- కొత్త బోర్డు నియామకం చేసి గ్రూప్ వన్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలి
- ఓయూ విద్యార్థి నిరుద్యోగుల ర్యాలీ

..మిగతా | 2 | లో

## అక్టోబరు 1న తెలంగాణకు మోడీ

### మహబూబ్ నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభ
### అగ్ర నేతల వరుస పర్యటనలతో కార్యకర్తల్లో ఉత్తేజం
### ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు ప్రజల్లోకి వెళ్లాలని యోచన

**హైదరాబాద్,విశాలభారతి:**

ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటించనున్నారు. అక్టోబర్ 1న పాలమూరుకు ప్రధాని రానున్నారు. అక్టోబర్ 2వ తేదీన రాష్ట్రానికి రావాల్సి ఉండగా.. అంతకుముందే అక్టోబర్ 1తేదీన పాలమూరుకు వస్తున్నారు. ముందుగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే

..మిగతా | 2 | లో





## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నల్ల బెలూన్ల ఎగరవేత

- నిరసన మా హక్కు.. ఆ హక్కును పోలీసులు కాల రాయొద్దు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు
- ప్రజానాయకుడిని జైల్లో దోమల మధ్య ఉంచడం దుర్మార్గం
- జాతీయ క్రమశిక్షణా కమిటీ మెంబర్ బంటు వెంకటేశ్వర్లు

..మిగతా | 2 | లో



## కాంగ్రెస్ లోకి వేముల వీరేశం

**హైదరాబాద్,విశాలభారతి:**

బి ఆర్ ఎస్ పార్టీ రాజీనామా చేసిన నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఏ పార్టీలో చేరుతారని గత నెల రోజులుగా విస్తృతంగా ప్రచారం కొనసాగుతుంది. ఎట్టకేలకు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరికకు

..మిగతా | 2 | లో

# అక్టోబరు 1న తెలంగాణకు మోడీ

మొదటిపేజీ తరువాయి

భారీ ర్యాలీలో పాల్గొంటారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. వాటిని తిప్పికొట్టేందుకే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కార్యకర్తల్లో ఉత్తేజం నింపాలని హైకమాండ్ భావిస్తుంది. అందులో భాగంగానే ప్రధాని మోడీ రాష్ట్రానికి వస్తున్నట్లు సమాచారం. త్వరలోనే అమిత్ షా, నడ్డాను కూడా రప్పించే అవకాశం ఉన్నట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు. కవిత లిక్కర్ కేసు విషయంలో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేననే చర్చ ప్రజల్లో జరుగుతోందని వాటిని తిప్పికొట్టేందుకు బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**ప్రజలకు దగ్గరయ్యేలా..**

ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మార్చడం కూడా పార్టీకి మైనస్ అయిందని పార్టీ క్యాడర్ లో చర్చలు నడుస్తున్నాయి. ఆ నష్టాన్ని పూడ్చుకోవడంలో భాగంగానే అగ్ర నేతల వరుస పర్యటనలు చేస్తున్నారని నేతలు భావిస్తున్నారు. తెలంగాణకు ఇప్పటి వరకు ఏమిచ్చామో చెప్పుకుని పార్టీని బలోపేతం చేయాలని అగ్రనేతలు తరలివస్తున్నారు.

**సర్వేలతో స్పష్టత**

ప్రజలకు దగ్గరయ్యేలా హామీలు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా జరిపిన సర్వేల్లో ప్రజలకు ఏమివ్వాలోననేది హైకమాండ్ కు స్పష్టత వచ్చినట్లు స్టేట్ క్యాడర్ చెబుతుంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు తెలంగాణలో మోడీ, అమిత్ షా, నడ్డా లతో కనీసం 9 భారీ బహిరంగ సభలు నిర్వహించాలని బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా

# నల్ల బెలూన్ల ఎగరవేత

**విశాల భారతి, హైదరాబాద్:**

'టీడీపీ నాయకుడిని అరెస్ట్ చేసినపుడు నిరసన తెలపడం మా హక్కు.. ఆ హక్కుని కాలరాయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని టీడీపీ నేతలు అన్నారు. బెంగుళూరు లాంటి మహా నగర్లోనే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తే అక్కడి పోలీసులు అడ్డు చెప్పలేదని, కానీ తెలంగాణలో మాత్రం పోలీసులు నిరసనను అణచివేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో మెంబర్ బక్కని నర్సింహులు అన్నారు. టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు శనివారం ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నల్ల బెలూన్లు ఎగురవేసి, పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..జన్మభూమి , ప్రజల వద్దకు పాలన వంటి కార్యక్రమాలను చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నిర్వహించారు. సెక్రటేరియెట్ లో పెండింగ్ లో పడిపోయిన లక్షలాది ఫైళ్లను క్లియరెన్స్ చేసి ప్రజా సమస్యలను పరిష్కరించారని ఆయన స్పష్టం చేశారు. బిల్ క్లింటన్, బిల్ గేట్స్ వంటి నాయకులను రాష్ట్రానికి రప్పించడం వంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన ఘనత చంద్రబాబు ది అన్నారు. జాతీయ క్రమ శిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..చంద్రబాబు ను ఏ తప్పు చేయకుండా అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడాన్ని ప్రజలందరూ నిరసిస్తున్నారు. ప్రజానాయకుడైన చంద్రబాబు కి జైలులో సరైన సౌకర్యాలు ఇవ్వకుండా, దోమల మధ్యలో ఉంచడాన్ని మేమందరం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ ... చంద్రబాబు ని అరెస్టు చేస్తే అవినీతి బయటకు వస్తుందని జగన్ అనుకున్నాడు.కానీ ఆయన చేసిన అభివృద్ధి బయటకు వచ్చింది. బాధితులు బయటకు వస్తారని జగన్ భావిస్తే లబ్ధి దారులు బయటకు వచ్చారు,అదీ చంద్రబాబు అంటే చంద్రబాబు పై రాజకీయ దాడి అంటే యువత, భవిత, పెట్టుబడుల, అభివృద్ధిపై దాడి, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పై దాడి, రాజ్యాంగ వ్యవస్థపై, ప్రజాస్వామ్యంపై దాడిగానే భావించాలన్నారు. బాబాయిని పైకి పంపినా.. బాబును జైలుకు పంపిన నిన్ను, ప్రజలు ఇంటికి పంపడం ఖాయం. కోర్టులో న్యాయ పోరాటం చేస్తాం అన్నారు....ప్రజలతో ప్రజాపోరాటాలు నిర్మిస్తాం అని సవాల్ చేశారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన మాట్లాడుతూ.. చంద్రబాబు నీతి, నిజాయితీకి మారు పేరు.నీతి గెలవాలని, జయానికి విజయం కలగాలని,తెలుగు వారందరి ఆరాధ్య నాయకుడు చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల కావాలని మేము ఎంతటి పోరాటమైనా చేస్తాం అన్నారు. ప్రజా నాయకుడైన చంద్రబాబు అరెస్టుతో ప్రపంచం కన్నీటి పర్యంతం అవుతున్నది. ప్రజాభిమానం పెల్లుబికుతున్నది. ప్రజల ఆత్మాభిమానం కోసం భయపడ కుండా పోరాటం చేస్తాం అన్నారు.రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు సామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ... చంద్రబాబు అరెస్టుతో రెండు రాష్ట్రాల ప్రజలు దుఃఖసాగరంలో ఉన్నారు.ఆయన ఒక ఆదర్శ ముఖ్యమంత్రిగా పని చేశారు.జగన్ చేస్తున్న అరాచకాలు, అక్రమాలపై ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.ఓటు అనే ఆయుధం తో ప్రజలు ఆయనను పాతాళం పాతిపెట్టడానికి వేచి చూస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రధాన కార్యదర్శులు అజ్మీరా రాజునాయక్,గడ్డి పద్మావతి, జక్కిలి ఐలయ్య యాదవ్, జివిజి నాయుడు, అనుబంధ సంఘాల అధ్యక్షులు షకీలా రెడ్డి, శ్రీపతి సతీష్, పోలంపల్లి అశోక్, హరికృష్ణ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో..పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధులు సూర్యదేవర లత, అనూప్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు సంధ్యపోగు రాజశేఖర్,మేకల బిక్షపతి ముదిరాజ్, సాంబశివరావు, రాములు,అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి వేముల వీరేశం


మొదటిపేజీ తరువాయి

లైన్ క్లియర్ అయినట్టు తెలుస్తుంది. ఈ సందర్భంలో రెండు రోజులుగా ఢిల్లీకి వెళ్లిన వేముల వీరేశం ఆయన అనుచరులు శనివారం రేవంత్ రెడ్డి సమక్షంలో వీరేశం అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , రాహుల్ గాంధీ అందుబాటులో లేని కారణంగా వీరేశం చేరికకు ఆలస్యం అయ్యే అవకాశం ఉందని ఆయన అనుచరులు తెలిపారు. వీరేశం చేరికతో నియోజకవర్గ రాజకీయాలు మారనున్నాయి

# మహిళలను కించపరిచేలా వ్యాఖ్యానించొద్దు..

## మరోసారి రిపీటైతే చర్యలు తప్పవు

## తిరుపతిరెడ్డికి మాజీ మంత్రి చిన్నారెడ్డి హెచ్చరిక


TELANGANA PRADESH CONGRESS COMMITT[EE]
GANDHI BHAVAN, HYDERABAD - 500001

Dr. G. CHINNA REDDY
Former Minister – Chairman – DAC

20-9-23

Dear Shri Yerramreddy Thirupathi Reddy garu,

It is most unfortunate to express that we have received numerou[s] complaints against you from Jangaon district with regards to you[r] comments on womenfolk and insulting them in a filthy language an[d] passing scathing remarks against them which strikes the disciplinary rule[s] of the Congress party.

In and out we are supporting Mahilas and fighting for their legitima[te] rights from all elected bodies. Very soon the women reservation bill wi[ll] be passed.

It is not fair on your part to criticise them and on their physical appearan[ce] and their talking abilities.

If it is continued like this, we have no other way to take stern disciplina[ry] action against you.

Please treat this as your first and last chance.

With regards,

G. Chinna Reddy

Dr. G. CHINNA REDDY

Yerramreddy Thirupathi Reddy
Palakurthy



**హైదరాబాద్,విశాల భారతి:**

మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన జనగామ జిల్లా పాలకుర్తికి చెందిన ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డిపై కాంగ్రెస్ సీరియస్ అయింది. మాజీ మంత్రి, డీఏసీ చైర్మన్ చిన్నారెడ్డి ఆయన్ను హెచ్చరించారు. తిరుపతిరెడ్డిపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు అందినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. మహిళా కార్యకర్తలను ఇన్ సల్ట్ చేస్తున్నారని, అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని తమ దృష్టికి వచ్చినట్లుగా ఆయన తిరుపతి రెడ్డికి లేఖ ద్వారా తెలిపారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని చిన్నారెడ్డి హెచ్చరించారు. ఇది రిపీటవ్వకుండా చూసుకోవాలని తిరుపతిరెడ్డికి.., మాజీ మంత్రి చిన్నారెడ్డి హెచ్చరించారు.

# మళ్లీ గ్రూప్-1 రద్దు

మొదటిపేజీ తరువాయి

పోస్టులకు మొత్తం 3.80 లక్షల మందికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వీరిలో 2,32,457 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇప్పటికే గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను లీకేజీ కారణాల వలన ఒకసారి రద్దు చేసి మళ్ళీ జూన్ 11వ తేదీన నిర్వహించారు. మొదటిసారి పేపర్ లీకేజీ కారణంగా అక్టోబర్ 16, 2022న నిర్వహించిన గ్రూప్ 1 ప్రలిమ్స్ పరీక్ష మార్చి 2023 నెలలో రద్దు చేస్తున్నట్లు టీఎస్పీఎస్సీ ప్రకటించింది. రెండోసారి జూన్ 11న మళ్లీ పరీక్షను నిర్వహించింది. అయితే.. పరీక్షను సరిగ్గా నిర్వహించలేదని అభ్యర్థులు మొదటి నుంచి కూడా ఆవేదన వ్యక్తం చేశారు. బయోమెట్రిక్ తీసుకోవకపోవడం, అభ్యర్థుల అటెండెన్స్ వివరాలు కూడా తప్పుల తడకగా హైకోర్టును నివేదించడం వంటివి చోటుచేసుకున్నాయి. హాల్ టికెట్ నంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్లను ఇవ్వడం కూడా అనుమానాలకు దారితీసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ గ్రూప్1 మీద దాదాపు 3 కేసులు నమోదయ్యాయి. వీటిపై కౌంటర్ దాఖలు చేయాలని టీఎస్పీఎస్సీని హైకోర్టు ఆదేశించగా.. మొదట హాజరైన అభ్యర్థుల సంఖ్యకు.. రెండో సారి హైకోర్టుకు సబ్ మిట్ చేసిన వివరాల్లోని హాజరైన అభ్యర్థుల సంఖ్యకు దాదాపు 200 పైగా అభ్యర్థులను ఎక్కువ చూపించారు. దీనిపై కూడా హైకోర్టు సీరియస్ అయినట్లు తెలుస్తోంది. చివరకు ఈరోజు (సెప్టెంబర్ 23) గ్రూప్1 ప్రిలిమ్స్ రద్దు చేసి.. మళ్లీ నిర్వహించాలని టీఎస్పీఎస్సీని ఆదేశించింది. తెలంగాణ గ్రూప్1 పరీక్షకు సంబంధించి హైకోర్టు తీర్పుపై డివిజన్ బెంచ్‌కు టీఎస్పీఎస్సీ వెళ్లనున్నట్లు తెలుస్తోంది.



# కేసీఆర్ పాలనలో అన్నీ లీకేజీలే

- **ప్రభుత్వం చేతగానితనానికి గ్రూప్ 1 రద్దు నిదర్శనం**
- **పరీక్షల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం**
- **ప్రభుత్వానికి సిగ్గుంటే తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్**
- **నిరసన కార్యక్రమాలలో యువత పాల్గొనాలని పిలుపు**
- **త్వరలో అభ్యర్థులను ఫైనల్ చేస్తామని ప్రకటన**
- **నిరుద్యోగుల జీవితాలతో ఆడుకునే అధికారం ఎక్కడిదని ప్రశ్నించిన రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,విశాలభారతి:** గ్రూప్ 1 పరీక్ష రద్దుపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకునే అధికారం సీఎం కేసీఆర్ కు ఎక్కడిదని ప్రశ్నించారు. లీకేజీలతో ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో అన్నీ లీకేజీలే అని విమర్శించారు. గ్రూప్ 1 పరీక్ష రద్దు ప్రభుత్వానికి చెంపపెట్టు అని పేర్కొన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు.

**కేసీఆర్, కేటీఆర్ లకు గట్టిగా బుద్ధి చెప్పాలి**

ప్రభుత్వం చేతగానితనానికి గ్రూప్ 1 రద్దు నిదర్శనమని రేవంత్ రెడ్డి విమర్శించారు. టీఎస్ పీఎస్సీ నిర్వహించిన అన్ని పరీక్షల్లో లీకేజీలతో రద్దు అవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. లీకేజీలతో ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకునే అధికారం సీఎం కేసీఆర్ కు ఎక్కడిదన్నారు. ప్రభుత్వానికి సిగ్గుంటే తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యల పట్ల ఎన్ఎస్యూఐ చేపట్టే నిరసన కార్యక్రమాలలో యువత పెద్దయెత్తున పాల్గొని కేసీఆర్, కేటీఆర్ లకు గట్టిగా బుద్ధి చెప్పాలని రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు.

**త్వరలో అభ్యర్థుల జాబితా**

ఇతర పార్టీలనుంచి నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఉత్సాహంగా ఉన్నారని చెప్పారు. అభ్యర్థుల ఎంపికపై స్క్రీనింగ్ కమిటీలో చర్చించామని.. నియోజకవర్గాల వారీగా వచ్చిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి ఏకాభిప్రాయానికి వచ్చినట్లు పేర్కొన్నారు. త్వరలో అభ్యర్థుల జాబితాను ఫైనల్ చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు.



# టీఎస్పీఎస్సీ పేపర్లు అమ్ముకున్న గజదొంగ కేసీఆర్

- **బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్**
- **టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యులను బర్తరఫ్ చేయాలి**
- **గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం**
- **వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించాలని పిలుపు**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

'టీఎస్పీఎస్సీ పరీక్షా పేపర్లు లీక్ చేసి,వేల కోట్లకు అమ్ముకున్న గజదొంగ సీఎం కేసీఆర్' అని బహుజన్ సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పెద్దపల్లిలో శనివారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగ నోటిఫికేషన్ల పేరుతో రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన ఘరానా దొంగ,మోసగాడు కేసీఆర్ ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పార్టీ శ్రేణులకు పిలపునిచ్చారు.ఆసరా పెన్షన్లతో పెద్ద కొడుకునని గొప్పలు చెప్పుకునే కేసీఆర్ టీఎస్పీఎస్సీ పరీక్షా పేపర్లను మాత్రం వేల కోట్లకు అమ్ముకున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. జూన్ 11న టీఎస్పీఎస్సీ రెండోసారి నిర్వహించిన గ్రూప్1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ సూత్రదారులు ముఖ్యమంత్రి కార్యాలయం లోనే ఉన్నారన్న ఆయన గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరైన వారికంటే కొత్తగా 270 ఓఎంఆర్ షీట్లను అదనంగా ఎలా వచ్చాయో టీఎస్పీఎస్సీ చైర్మన్ సమాధానం చెప్పాలన్నారు.టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డిని,సభ్యులను ప్రభుత్వం తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్1 అభ్యర్థుల కోచింగ్ కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసీఆర్ కూతురు కవిత ప్రత్యేక విమానంలో రూ.100 కోట్లు ఢిల్లీకి తరలించినట్లు ఈడీ కేసు నమోదు చేసినా ఎందుకు అరెస్టు చేసి,జైలుకు పంపలేదని ప్రశ్నించారు. అక్రమంగా దోచుకొన్న డబ్బుతోనే కవిత రూ.20 లక్షల వాచ్ చేతికి ధరించిందన్నారు.గత 75 ఏళ్లుగా బహుజనులతో ఓట్లు వేయించుకున్న ఆధిపత్య పాలకులు ప్రజల సంపదను అక్రమంగా దోచుకొని సంపన్నులయ్యారన్నారు. ఎవరు ఓట్లేస్తే,ఈ ఆధిపత్య కులాలు గద్దెనెక్కి కూర్చొని పేదలపై పెత్తనం చెలాయిస్తున్నారో ఒక్కసారి ఆలోచించాలని ప్రజలను కోరారు. అధిపత్య పాలకులు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాలను అన్ని పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని విమర్శించారు. దళిత, బీసీ బంధు పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న కేసీఆర్ ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యే అధికారం అడ్డంపెట్టుకొని నియోజకవర్గంలో వేలాది ఎకరాల అసైండ్ భూములను ఆక్రమిస్తూ,వేల కోట్ల ప్రజాధనాన్ని అక్రమంగా దోచుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు బీఎస్పీలో చేరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య,అసెంబ్లీ ఇంచార్జీ దాసరి ఉష, జిల్లా ఇంఛార్జి మొలుమురి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు,జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అంబటి నరేష్ యాదవ్ పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య,ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సతురి అనీల్, కోశాధికారి ఎండి రియాజ్, రామిళ్ళ శారద,కమల తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే రద్దుచేయ్యాలి

- **కొత్త బోర్డు నియామకం చేసి గ్రూప్ వన్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలి**
- **ఓయూ విద్యార్థి నిరుద్యోగుల ర్యాలీ.**

**ఓయూ,విశాలభారతి:** గ్రూప్ 1 ప్రిలిమ్స్ మళ్లీ రద్దు చేయడం పట్ల, టీఎస్పీఎస్సీ వైఖరిని నిరసిస్తూ శనివారం ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నిరుద్యోగులు, గ్రూప్స్ అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. యూనివర్సిటీ లైబ్రరీ నుండి విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, వర్సిటీ మెయిన్ రోడ్డుపై బైఠాయించి టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీఎం కేసీఆర్, టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డితో కలిసి మార్కెట్లో చేపలను అమ్మినట్లు, ప్రతి పేపర్ ని అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మీద, టీఎస్పీఎస్సీ బోర్డు మీద తమకు నమ్మకం లేదని స్పష్టం చేశారు. ఎన్నో ఆశలతో తమ తల్లిదండ్రులు, తిని,తినక కూలి పనిచేసి డబ్బులు పంపిస్తుంటే, ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్ నగర్ , దిల్ షుఖ్ నగర్, ప్రాంతాల్లో ఉంటూ కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సంపాదించాలి అనుకున్న తమకు, అవినీతి పాలకుల వల్ల నిరాశే మిగిలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ బోర్డు కుమ్మక్కై పేపర్లను అమ్ముకుంటు తమ జీవితాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లిళ్లు కాకుండా, గడ్డాలు పెంచుకొని, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఎంతోమంది అభ్యర్థుల ఉసురు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగులుతుందని హెచ్చరించారు.రాజ్యాంగబద్ధమైన టీఎస్పీఎస్సీ బోర్డును అవినీతి మయం చేసి, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బోర్డు చైర్మన్ తక్షణమే బర్తరఫ్ చేయాలన్నారు. బోర్డును రద్దు చేసి, నూతన టిఎస్పిఎస్సి ఏర్పాటు చేశాక తిరిగి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రతి విద్యార్థి నిరుద్యోగి, గ్రామ గ్రామాన తిరిగి కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి, బీఆర్ఎస్ పార్టీని బొంద పెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినేతలు క్రాంతి,నరసింహన, రవి తేజ,నగేష్, వెంకట్ నాయక్,మేడే శ్రీను,గణేష్, శాంతి కుమార్, విద్యార్థులు నిరు ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో పెద్ద కొలువులేవి దొర?

- **2 సార్లు గ్రూప్–1 స్థాయి పరీక్ష రద్దు దేశంలోనే మొదటిసారి!**
- **వెఎస్ఆర్టీపీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల**



**విశాల భారతి, హైదరాబాద్:** స్వరాష్ట్రంలో ఒక్క నిరుద్యోగికి కూడా ప్రభుత్వ ఉద్యోగం దక్కలేదని, నియంత కేసీఆర్ దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని వెఎస్ఆర్టీపీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌ను హైకోర్టు రెండోసారి రద్దు చేయడంతో ఆమె ప్రభుత్వ అసమర్థతపై మండిపడ్డారు. సీఎం కేసీఆర్ పై తీవ్ర విమర్శలు చేశారు. ఉద్యమంలో గ్రూప్-1 రాయొద్దు.. మనరాష్ట్రంలో మనమే రాసుకుందామని రెచ్చగొట్టిన దొర.. 'ఎక్కడ పాయె స్వరాష్ట్రంలో పెద్ద కొలువులు' అని ప్రశ్నించారు. ఊరించి.. ఊరించి 9 ఏళ్లకు ఇచ్చిన ఒక్క నోటిఫికేషన్ గట్టు దాట లేదని ఎద్దేవా చేశారు. ఒక్కరికీ ఉద్యోగం దక్కకలేదన్నారు. 503 పోస్టులకు రెండు సార్లు పరీక్షలు జరిగి రద్దు చేసిన ఘటన.. బహుశా దేశంలోనే మీ అసమర్థ విధానాలకు ఒక దర్పణం అని విమర్శించారు. కేసీఆర్‌కు పాలన చేతకాదనడానికి ఈ ఉదంతం నిదర్శనం అన్నారు. పోటీ పరీక్షలు పెట్టరాదని బయటపడ్డ వాస్తవం అన్నారు. 'మీకు తెలిసిందల్లా పేపర్లు లీకులు చేయడమే.. సంతలో కూరగాయలు అమ్మినట్లు క్వశ్చన్‌పేపర్లు అమ్మడమే.. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడటమే' అని ఆరోపించారు. టీఎస్పీఎస్సీకి విశ్వసనీయత లేదని చెప్పినా.. దర్యాప్తు జరుగుతున్నప్పుడు పాత బోర్డుతో పరీక్షలు వద్దని మొత్తుకున్నా.. బయోమెట్రిక్ విధానాన్ని ఎందుకు ఎత్తివేశారని నెత్తి నోరు బాదుకున్నా.. పట్టింపు లేకుండా పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు ఒక చెంపపెట్టు లాంటిదని హితవు పలికారు. ఆనాడే లీకుల సూత్రధారులను పక్కన పెట్టుంటే.. నిరుద్యోగుల డిమాండ్లను గౌరవించుంటే.. పకడ్బందీగా పరీక్షల నిర్వహణ చేసుంటే.. ఇవాళ మరోసారి 2.37 లక్షల మంది గ్రూప్1 అభ్యర్థులకు నష్టం జరిగేది కాదన్నారు. నియంత కేసీఆర్ దీనికి పూర్తి బాధ్యత వహించాలని, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# బీఎస్పీ ఎంపీ డానిష్ అలీపై బీజేపీ ఎంపీ వ్యాఖ్యలు సరికాదు

- **బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**
- **బీఎస్పీ ఎదుగుదలను ఓర్వలేకనే జెండా గద్దె కూల్చివేత**
- **కోనప్ప దోపిడీ, దౌర్జన్యాలకు చరమగీతం పాడాలి**

**విశాల భారతి, కాగజ్‌నగర్:** లోక్‌సభలో బీఎస్పీ ఎంపీ కున్వర్ డానిష్ అలీని 'ముల్లా టెర్రరిస్ట్' అంటూ బీజేపీ ఎంపీ రమేష్ బిధూడీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ అన్నారు. కాగజ్ నగర్ పట్టణంలో శనివారం వినయ్ గార్డెన్ లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో రాజ్యాంగ విలువలు, మత సామరస్యం కాపాడడంలో బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బీజేపీ ఎంపీ ఉద్దేశపూర్వకంగా చేసిన వ్యాఖ్యలు, వాడిన భాష ఒక మతాన్ని కించపర్చేలా ఉందన్నారు. సిద్దిపేటలోని రంగదామ్ పల్లి చౌరస్తాలో బీఆర్ఎస్ జెండా గద్దెను కూల్చకుండా, బీఎస్పీ జెండా గద్దెను మాత్రమే కూల్చడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోపిడీ, దౌర్జన్యాలకు పాల్పడుతున్న స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్పను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అక్రమ బియ్యం దందా ,దొంగ లిక్కర్,రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ ప్రజా సంపదను కొల్లగొడుతున్నారని విమర్శించారు. తెలంగాణ సంపదను దోచుకోవడానికే ఆంధ్రా ప్రాంతం నుండి వలస వచ్చి అక్రమ వ్యాపారాలు చేస్తూ,యువతను అక్రమ దందాలకు అలవాటు చేశారని విమర్శించారు. అటవీ సంపదను కొల్లగొట్టి ఆంధ్ర ప్రాంతానికి దోచుకుపోతున్నారని ఆరోపించారు. స్థానికులకు ఎస్పీఎం కంపెనీలో ఉద్యోగాలు దొరకడంలేదన్న ఆయన సిర్పూర్ ప్రాంతాన్ని దోచుకోవడానికే ఆంధ్ర ప్రాంతం నుంచి వలస వచ్చాడని ఆరోపించారు.ఎస్పీఎంలో స్థానికులకు అత్యధిక ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కాగజ్ నగర్ బస్టాండు దగ్గర ఎమ్మెల్యే అక్రమంగా భూమి కబ్జా చేశారని ఆరోపించారు. పక్కాలోకల్ అంటూ ప్రగాల్భాలు పలికే కోనేరు కోనప్ప ఉండే కాలనీకి గుంటూరు కాలనీ అని ఎందుకు పేరు పెట్టారని ప్రశ్నించారు. దళిత బంధు,బీసీ బంధు ఎంతమందికి ఇచ్చారో వివరాలు బయటపెట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కోనప్ప మాఫియా ఆగడాలను ధైర్యంగా ఎదుర్కోవడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలపునిచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్,కాంగ్రెస్,బీజేపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఎస్పీలో చేరారు.




## జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికైన
# ఓయూ కళాశాల విద్యార్థులు

- తొలి ప్రయత్నం లోనే కొందరు.
- పలువురు ప్రశంసలు, శుభాకాంక్షలు

**ఓయూ,విశాలభారతి:** తాజాగా విడుదలైన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలు ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. అందులో తొలి ప్రయత్నం లోనే దీక్ష, నిరోష, ఫరీహా, తరని విజయం సాధించారు. తొలుత బిటెక్ చేసిన వీరు, లాసెట్ లో ఉన్నత ర్యాంకు సాధించి ఉస్మానియాలో ఎల్.ఎల్.బి,ఎల్.ఎల్.ఎం లో పూర్తి చేశారు. కళాశాల లో కూడా వీరు గోల్డ్ మెడల్ కోసం తీవ్రంగా పోటీపడేవారని సహ విద్యార్థులు తెలిపారు.వీరితో పాటుగా సుమలత అనే విద్యార్థిని ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపిక ఐయ్యారు. వీరిని ఓయూ లా కళాశాల ప్రిన్సిపాల్ డా. రాధిక యాదవ్,డీన్ ప్రో.విజయ లక్ష్మి, హెడ్ ప్రో.వెంకటేశ్వర్లు, ప్రో.జీబి. రెడ్డి, ప్రో.రాం ప్రసాద్,ప్రో.అపర్ణలు వీరిని న్యాయ కళాశాల విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.భారత దేశంలో వివిధ కీలకమైన కోర్టులాలో ఓయూ న్యాయ కళశాల పూర్వ విద్యార్థులు రాణిస్తున్నారు.

# 60 మందితో
# కాంగ్రెస్ తొలిజాబితా?

**హైదరాబాద్,విశాలభారతి:**

షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరిగుతాయని స్టేట్ ఎన్నికల అధికారి వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మరో రెండు నెలల్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అధికార పార్టీ బీఆర్ఎస్ తమ అభ్యర్థులతో తొలి విడత జాబితాను విడుదల చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే పనిలో చివరి అంకంలో ఉంది. న్యూఢిల్లీలో రెండు రోజులుగా అభ్యర్థుల ఖరారుపై స్క్రీనింగ్ కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. శనివారం నాడు ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో మాణిక్‌రావు థాక్రేతో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. రెండు విడతల్లో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల చేయాలని ఆ భేటీ నిర్ణయించారు. ఈ సందర్భంగా ఈనెలాఖరు కల్లా తొలి విడత జాబితా విడుదల చేస్తామని మాణిక్‌రావు థాక్రే వెల్లడించారు. తొలి విడతలో 50 శాతానికి పైగా అభ్యర్థుల ప్రకటన ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల జాబితాను కేంద్ర ఎన్నికల కమిటీ విడుదల చేస్తుందన్నారు. ఇదే విషయాన్ని తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా మీడియా ముందు తెలిపారు. అభ్యర్థులు జాబితాపై క్లారిటీ వచ్చిందన్నారు. త్వరలోనే పార్టీలో అనేక చేరికలు ఉంటాయని చెప్పారు. త్వరలోనే తొలిజాబితాను వెల్లడిస్తామని తెలిపారు. జనవరిలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ అని ధీమా వ్యక్తం చేశారు.

**అధిష్ఠానం చెంతకు సర్వే నివేదికలు**

119 నియోజకవర్గాల నుంచి దరఖాస్తు చేసుకున్న 300 మంది పేర్లపై స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతలు చర్చించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే సునీల్ కనుగొలు సర్వేల ఆధారంగా అభ్యర్థుల ఎంపికను పూర్తి చేసేందుకు కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. ఈ సమావేశంలో ఎన్నికల వ్యూహకర్త సునీల్ తాము చేసిన సర్వేల నివేదికను అధిష్టానానికి అందజేసినట్లు, అభ్యర్థుల బలాబలాల గురించి సవివరంగా వివరించినట్లు తెలుస్తోంది.ఇద్దరు, ముగ్గురు, అంతకన్నా ఎక్కువ మంది పోటీ పడుతున్న నియోజకవర్గాల్లో ఎవరికి ఎంత శాతం గెలుపు అవకాశాలు ఉన్నాయనే దానిపైన వివరాలు అందించగా దానిపై చర్చించి కమిటీ నేతలు అభ్యర్థుల ఎంపికను పూర్తి చేసినట్లు సమాచారం.

**సోషల్ మీడియాలో జాబితా చక్కర్లు**

ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ తొలి జాబితాలో సుమారు 60 మంది పేర్లు ఉంటాయని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు అభ్యర్థుల పేర్లతో ఓ జాబితా చక్కర్లు కొడుతోంది. తొలి విడత జాబితాలో బలమైన, ముఖ్యమైన అభ్యర్థులతో ఏకాభిప్రాయం ఉన్న కొన్ని స్థానాలలో మాత్రమే అభ్యర్థులను ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ ఇదివరకే నిర్ణయించుకున్నది. తొలి జాబితాలో తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి (కొడంగల్), సీఎల్పీ నేత భట్టి విక్రమార్క (మధిర), ఉత్తమ్ కుమార్ రెడ్డి (హుజూర్ నగర్), కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ), సీతక్క (ములుగు), పోదెం వీరయ్య (భద్రాచలం), శ్రీధర్ బాబు (మంథని), జగ్గారెడ్డి (సంగారెడ్డి), దామోదర్ రాజనర్సింహ (ఆందోల్), జీవన్ రెడ్డి (జగిత్యాల), జి. వినోద్ (బెల్లంపల్లి), షబ్బీర్ అలీ (కామారెడ్డి), సంపత్ కుమార్ (ఆలంపూర్), వంశీ చంద్ రెడ్డి (కల్వకుర్తి), గడ్డం ప్రసాద్ కుమార్ (వికారాబాద్), పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు (సత్తుపల్లి), ఫిరోజ్ ఖాన్ (నాంపల్లి), ప్రేమ్ సాగర్ రావు (మంచిర్యాల), అంజన్ కుమార్ యాదవ్, ఉత్తమ్ పద్మావతి రెడ్డి (కోదాడ), మల్‌రెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంపట్నం), విజయ రమణారావు (పెద్దపల్లి), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), వంశీకృష్ణ వంటి నేతల పేర్లు ఫైనల్ చేసినట్లు సమాచారం. అయితే కొందరు నేతలకు నియోజకవర్గాల కేటాయింపు విషయంలో క్లారిటీ రావాల్సి ఉందని, అది వస్తే తొలిజాబితాపై క్లారిటీ వస్తుందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇది ఎంతవరకు నిజమో తేలాలంటే అధికారికంగా జాబితా విడుదలయ్యే వరకు వేచి చూడాల్సిందే

# తెలంగాణ రాష్ట్రానికి
# మరో భారీ పెట్టుబడి

**మొదటిపేజీ తరువాయి**

మౌలిక వసతుల వలన అనేక నూతన పెట్టుబడులు రాష్ట్రానికి తరలి వస్తున్నాయని, అయితే ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలు తమ కార్యకలాపాలను, తమ పెట్టుబడులను విస్తరించడాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా తెలుసుకున్నదని మంత్రి కేటీఆర్ తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలకు అవసరమైన సహాయ సహకారాలను, మౌలిక వసతుల కల్పన సకాలంలో అందించడం వలన ఆయా కంపెనీలు భారీగా విస్తరిస్తున్నాయన్నారు. సింటెక్స్ కంపెనీ పెట్టుబడిని అహ్వానించిన మంత్రి కెటిఆర్, కంపెనీకి అన్ని రకాల సహాయసహకాలు అందిస్తామని తెలిపారు.




తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే తమ వెల్ స్పన్ గ్రూప్ పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టి విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, ఇక్కడి వాతావరణం పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా ఉందని, అందుకే తమ అధ్వర్యంలోని సింటెక్స్ ద్వారా మరిన్ని పెట్టుబడులు పెడుతున్నామని తెలిపింది.

# సీవీ ఆనంద్ ను కలిసిన ప్రీ వెడ్డింగ్ షూట్..పోలీస్ దంపతులు

**హైదరాబాద్,విశాలభారతి:**

హైదరాబాద్‌కు చెందిన పోలీస్ దంపతుల ప్రీ వెడ్డింగ్ షూట్ వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లోనే ప్రీ వెడ్డింగ్ షూట్ చేయడం, పోలీస్ డ్రెస్‌లో ఫొటోలకు ఫోజులు ఇవ్వడం వివాదాస్పదంగా మారింది. పోలీస్ వెహికల్ నుంచి కిందకు దిగుతున్నట్లు ఫొటోలు తీయించుకోవడంపై నెటిజన్లు మండిపడుతున్నారు. పోలీస్ వెహికల్, డ్రెస్, పోలీస్ స్టేషన్‌ను ప్రీ వెడ్డింగ్ షూట్‌కు ఉపయోగించుకోవడం ఏంటని నెటిజన్లు మండిపడ్డారు. ఈ పోలీస్ దంపతులు బాధ్యతలు మరిచి ప్రవర్తించారని ఆరోపణలు వచ్చాయి. ప్రీ వెడ్డింగ్ షూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం, విమర్శలు దారి తీసిన నేపథ్యంలో తాజాగా పోలీస్ దంపతులు ఎస్ఐ భావన, రావు కిషోర్ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రీ వెడ్డింగ్ షూట్‌కు పోలీస్ డ్రెస్, వెహికల్, పోలీసుల ప్రాపర్టీ ఉపయోగించుకోవడంపై ఆయనకు క్షమాపణలు చెప్పారు. దీంతో జీవితంలో సంతోషంగా ఉండాలని కొత్త జంటకు సీవీ ఆనంద్ శుభాకాంక్షలు చెప్పారు




# పోటీ పరీక్షల నిర్వహణలో కేసీఆర్ విఫలం


- నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా ప్రభుత్వం కుట్రలు
- తొమ్మిదేళ్లు మోసం చేసిందని టీ కాంగ్రెస్ ఆరోపణ
- జనవరిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పారదర్శకంగా పోటీ పరీక్షలు



**హైదరాబాద్,విశాలభారతి:** పోటీ పరీక్షలు నిర్వహించడంలో కేసీఆర్ ప్రభుత్వం మరోసారి విఫలమైందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. ఈ మేరకు ఇవాళ ట్విట్టర్ వేదికగా సర్కార్ పై విరుచుకుపడ్డది. తొమ్మిదేళ్లు మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వం, ఎన్నికల ముందు నోటిఫికేషన్లు వేసి మోసం చేసిందన్నారు. సరైన పర్యవేక్షణ లేకుండా..ఏదో ఒక తప్పిదం జరిగేలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా స్వయంగా ప్రభుత్వం తానే కుట్రలు చేస్తున్నట్లుగా టీఎస్పీఎస్సీ వ్యవహారం ఉందని కనిపిస్తున్నట్లు విమర్శించారు. ఈ సందర్భంగా "నిరుద్యోగులారా మీకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది. జనవరిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తాం" అని టీ కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

# అవయవ దాతలకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

**- తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్ణయం**



**తమిళనాడు,విశాలభారతి:** తమిళనాడు లోని స్టాలిన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అవయవ దాత లకు ప్రభుత్వం లాంఛనాలతోనే అంత్య క్రియలు నిర్వహిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ శనివారం ప్రకటించారు. అవయవ దానం విషయంలో తమిళనాడు దేశంలోనే అగ్రగామిగా ఉంది. విషాదకర పరిస్థితుల్లో తమ ఆత్మీయుల అవ యవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబాల నిస్వార్థమైన త్యాగాల వల్లే ఈ ఘనత సాధ్యమైంది. మరణానంతర అవయవ దానం చేయటం వల్ల ఎంతోమంది ప్రాణాలు నిలబడ్డాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తమ బంధు మిత్రులకు తెలియజేయాలి. మిగిలిన వాళ్లు కూడా అవయవ దానం చేసేలా ప్రోత్సహించాలని అన్నారు. అవయవ దాతలు , వారి కుటుంబ సభ్యుల త్యాగాన్ని గుర్తించి ఆర్గాన్ డోనర్స్ అంత్యక్రియలకు రాష్ట్రం తరఫున గౌరవం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నాం అని స్టాలిన్ పేర్కొన్నారు.

# చాలి చాలని జీతాలతో ఆంగన్వాడీలు

మన భారతదేశం అధిక జనాభా, అందువల్ల అసంతులన ఆహారం, పేదరికం, పసిపిల్లల మరణాల రేట్లు బాధపడుతున్న దేశం. ఆరోగ్య, మరణాల సమస్యలు ఎదుర్కోవడానికి వైద్య, ఆరోగ్య సంరక్షణ నిపుణులకు ఒక గొప్ప అవసరం ఉంది. అందువలన, అంగన్వాడీ వ్యవస్థ ద్వారా, దేశం సరసమైన, స్థానిక జనాభా కోసం అందుబాటులో ఉండడం జరుగుతుంది, మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు పోష్టిక ఆహారం అందించడం వారి లక్ష్యంగా పనిచేస్తున్నారు. బాల బాలికలకు, గర్బవతులకు (ముఖ్యంగా పేద వారి పిల్లలకు, పేద మహిళలకు) పుష్టికరమైన ఆహారము (సంపూర్ణ ఆహారము) అందటంలేదని, వారికి పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో భారత ప్రభుత్వము, ఆంగన్వాడీ కేంద్రాల వ్యవస్థను ప్రవేశ పెట్టింది. ఆంగన్వాడీ కేంద్రం సిబ్బందికి, కేంద్ర ప్రభుత్వం కొంత వాటా, రాష్ట్రప్రభుత్వం కొంత వాటా కలిపి, జీతంగా ఇస్తున్నాయి అయినా కనీస వేతనం చెల్లించకుండా అధిక పని బారంతో పాటు ఎటువంటి ఆరోగ్య భద్రత, క్రమబద్ధీకరణ చెయ్యకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది.

కనీస వేతనం పాతిక వేలకు పెంపు, ఉద్యోగ క్రమబద్ధీకరణ, పని భారం తగ్గింపు వంటి డిమాండ్లతో ఆంగన్వాడీలు సమ్మె బాట పట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దీక్ష శిబిరాలు ఏర్పాటు చేసుకొని నిరసన కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ల ముట్టడికి పిలుపునిచ్చారు.. పోలీసులు కట్టడి చేసే క్రమంలో పలుచోట్ల స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉద్ధృతం చేసే దిశగా ఆంగన్వాడీలు ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది....ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్లతో ఆంగన్వాడీలు నిరసనలతో హోరెత్తించారు. ఏళ్లుగా పనిచేస్తున్నా.. ప్రభుత్వపరంగా తగిన గుర్తింపు లేదంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు...



**జీతాలు వారికి సరిపోడం లేక. వారి పిల్లలను చదివించాలన్నా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మా సమస్యలు పరిష్కరించండి. మా రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని కోరుకుంటున్నారు, వారికి హెల్త్ కార్డులు ఇప్పించాలి. సమ్మెలో వారు చేసిన డిమాండ్స్ అన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా..**

మట్టి కర్చులు అంటూ అంగన్వాడీ టీచర్లను ఈ రాష్ట్ర ప్రభుత్వం అవమనిస్తుంది, ఉద్యోగులు బతికున్నప్పుడు కావాల్సిన వాటిని పక్కకు పెట్టి, చనిపోయాక దహన సంస్కారాలకు డబ్బులు ఇస్తామనడం దుర్మార్గపు చర్యగా అభివర్ణిస్తున్న,చాలి చలని వేతనాలతో ఉన్న వారికి జీతం పెంచాలి అని వేడుకుంటున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం మట్టి కర్చులు ఇస్తామనడం ఎంత వరకు సబబు, ఇప్పటికీ అయినా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లతో చర్చలు జరిపి వారికి అనుకూలంగా స్పందిస్తారు అని ఆశిస్తున్న,

అంగన్వాడి టీచర్స్ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీ ఉద్యోగులు అందిస్తున్న సేవలను ప్రభుత్వం విస్మరిస్తుంది పండెండు రోజులగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని వాపోతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతోపాటు సమస్యలను పరిష్కరించాలి,

ప్రభుత్వ నిర్బంధాలను, ఎదుర్కొని స్థానికంగా రోడ్డు ఎక్కి నిరసన తెలియజేస్తున్నా వారికి మద్దతు తెలియజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వారి పక్షాన గొంతు వినిపించాల్సిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు బెదిరింపులకు దిగుతున్నారు రోడ్లు ఎక్కుతారా అని, రేపు రాబోయే ఎన్నికల లో వారు ఎలా రోడ్డు ఎక్కి గల్లి గల్లి తిరుగుతూ పోయిన ఇళ్లుకే పలుమార్లు ఎలా పోతారు..? దర్నలో ఉన్నారు అని వారి సమస్యల పరిష్కారానికి సమాధానం ఇవ్వక వారు విధులు నిర్వహించిన కేంద్రాల తాళాలు పగులకొట్టి వారిని ఇంకా అవమాన పరుస్తున్న స్థానిక నేతలు ఇకనైనా వారి నియంత పోకడలు బంద్ చేసి అంగన్వాడి ఆడబిడ్డలకు అండగా ఉంటారని ఆశిస్తున్నాను.




జాజుల దినేష్.
9666238266.

# వన్ నేషన్, వన్ ఎలక్షన్
# ముగిసిన మొదటి సమావేశం

**హైదరాబాద్,విశాలభారతి:**

దేశంలోని లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ శనివారం తొలి సమావేశాన్ని నిర్వహించింది. ఈ అంశంపై సూచనలు చేసేందుకు రాజకీయ పార్టీలను, లా కమిషన్‌ను ఆహ్వానించాలని నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజ్యసభ మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, ఫైనాన్స్ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ ప్రధాన కార్యదర్శి సుభాష్‌కశ్యప్, మాజీ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ తదితరులు పాల్గొన్నారు.దేశంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అంశంపై సూచనలు చేసేందుకు గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు, రాష్ట్రాల్లోని అధికార పార్టీలు, పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం ఉన్న పార్టీలు, ఇతర గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీలను ఆహ్వానించాలని కమిటీ నిర్ణయించిందని ఆ ప్రకటన పేర్కొంది. దీంతోపాటు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అంశంపై సలహాలు, అభిప్రాయాల కోసం లా కమిషన్‌ను



కూడా కమిటీ ఆహ్వానిస్తుందని న్యాయ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి ఈ సమావేశానికి హాజరుకాలేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఇటీవల హోం మంత్రి షాకు రాసిన లేఖలో కమిటీలో భాగస్వామ్యం కావడానికి నిరాకరించారు.లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపల్ బాడీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అంశంపై సిఫార్సులు చేసేందుకు ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం సెప్టెంబర్ 2న నోటిఫికేషన్ జారీ చేసింది. వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రజాధనాన్ని ఆదా చేస్తుందని, పరిపాలనా వ్యవస్థ, భద్రతా దళాలపై భారం తగ్గుతుందని ప్రభుత్వం చెబుతోంది.





# ముగిసిన హీరో నవదీప్ నార్కోటిక్ విచారణ

**హైదరాబాద్,విశాలభారతి:**

మాదాపూర్ డ్రగ్స్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హీరో నవదీప్ విచారణ శనివారం ముగిసింది. మాదాపూర్ డ్రగ్స్ కేసులో నవదీప్‌ను వినియోగదారుడిగా నార్కోటిక్ అధికారులు చేర్చిన విషయం తెలిసిందే. దాంతో అతడిని ఉదయం 11 గంటలకు నార్కోటిక్ బ్యూరో ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విచారణకు హజరైన నవదీప్‌ను నార్కోటిక్ పోలీసులు 6 గంటలు విచారించారు. దేవరకొండ సురేష్, రామచంద్రతో ఉన్న పరిచయాలపై ఆరా తీసినట్లు సమాచారం. సురేష్, రామచంద్ర అకౌంట్లోకి డబ్బులు బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. విచారణ సమయంలో కొన్ని ప్రశ్నలకు సమాధానాలను నవదీప్ దాట వేసినట్లు సమాచారం.

విచారణ అనంతరం నవదీప్ మీడియాతో మాట్లాడారు. అధికారులు డ్రగ్స్ కేసులో విచారించరని, టీఎస్ నాబ్ అధికారులు అద్భుతమైన టీమ్‌ను ఏర్పాటు చేశారని అన్నారు. ఏడేళ్ల క్రితం కాల్ లిస్ట్ ఆధారంగా విచారిస్తున్నారని, బీపీఎం అనే క్లబ్‌తో నాకున్న సంబంధాలపై ఆరా తీసినట్లు చెప్పారు. కొంత సమాచారం తెలుసుకునేందుకు విచారణకు రావాలని నోటీసు ఇచ్చారని, నేనెప్పుడు డ్రగ్స్ తీసుకోలేదని స్పష్టం చేశారు. నార్కోటిక్ అధికారు అడిగిన ప్రశ్నలకు చక్కగా సమాధానం ఇచ్చానని, అవసరం ఉంటే మళ్లీ విచారణకు పిలుస్తామని తెలిపారు. ఇక, తన ఫోన్‌ను అధికారులు సీజ్ చేశారని నవదీస్ చెప్పాడు. విచారణ సమయంలో కాల్ లిస్ట్ ను ముందుంచి విచారణ జరిపినట్లుగా సమాచారం. అలాగే గణేష్ నిమజ్జనం తర్వాత మళ్లీ విచారణకు పిలిచే అవకాశం అవకాశం ఉందని తెలుస్తోంది.

# రియల్ పెట్టుబడులకే తొలి ప్రాధాన్యత

## స్థిరాస్తి పెట్టుబడులపై పెరుగుతున్న విశ్వాసం

### ఉత్తమ, సురక్షితమైన రంగంగా నిలుస్తున్న రియల్ ఎస్టేట్

### దేశవ్యాప్తంగా నిర్వహించిన హౌజింగ్ డాట్ కామ్ అధ్యయనంలో వెల్లడి



పెట్టుబడి అవకాశాలు ఎన్ని ఉన్నా... ఉత్తమమైన, సురక్షితమైన అవకాశం మాత్రం ఎప్పటికీ రియల్ ఎస్టేట్ అని మరోసారి వెల్లడైంది. జాతీయ స్థాయిలో నిర్వహించిన అధ్యయనంలో ఎఫ్‌డీ, స్టాక్స్, బంగారం కొనుగోళ్ల కంటే ఎక్కువ మంది స్థిరాస్తిని కొనుగోలు చేయడమే ఉత్తమంగా భావించారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ అధ్యయన సంస్థ హౌజింగ్. కామ్, నరెడ్కో దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఎక్కువ మంది రియల్ ఎస్టేట్‌లో ఆస్తులు కొనుగోలు చేయడానికి ప్రాధాన్యతనిచ్చారు. ఇదే పెట్టుబడికి భరోసా, రెట్టింపు అదాయ మార్గంగా చూసి కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నామని పేర్కొన్నారు. మొత్తం 48శాతం మంది రియల్ ఎస్టేట్ రంగానికి తొలి ప్రాధాన్యతనిచ్చారు. ఆ తర్వాతే ఎఫ్‌డీ(19%), స్టాక్స్(18%), బంగారం(15%) వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడైంది.

సురక్షితమైన పెట్టుబడులకు రియల్ ఎస్టేట్ రంగమే తొలి ప్రాధాన్యత అంశంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా కుదేలైన కరోనా సంక్షోభంతో ఈ రంగంపై మరింత విశ్వాసాన్ని పొందడంతో పాటు సొంతిల్లు ప్రధాన లక్ష్యంగా మారింది. వర్క్ ఫ్రం హోం, సురక్షితమైన నివాసం అనే అంశాలు రియల్ ఎస్టేట్ రంగానికి మరింత డిమాండ్ పెంచుతుందని హౌజింగ్.కామ్ అధ్యయనం తెలిసింది. దశాబ్దకాలంగా రియల్ ఎస్టేట్ క్రయ విక్రయాలు, సురక్షితమైన పెట్టుబడి అవకాశాల పై చేసిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది.



### ప్రోత్సాహకాలతో మరిన్ని పెట్టుబడులు

**మార్కెట్ స్థితిగతులపై ఏ మాత్రం ప్రభావితం కానీ రియల్ ఎస్టేట్ రంగంలో క్రయవిక్రయాలు, పెట్టుబడులు ప్రోత్సాహకాలతో మరింత పెరుగుతాయని తేలింది. సులభతరమైన చెల్లింపుల విధానం, డెవలపర్లకు ప్రత్యేక ఆఫర్లు, స్టాంప్‌డ్యూటీ, జీఎస్టీలో రాయితీలు వంటి ప్రోత్సాహకాలను కల్పించడం వలన ఆరు నెలల వ్యవధిలోనే స్థిరాస్తి కొనుగోళ్లు మరింత పుంజుకునే అవకాశం ఉంటుందని హౌజింగ్ డాట్ కామ్, నరెడ్కో పరిశీలనలో తేలింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు నిర్వహించిన ఫలితాలను విశ్లేషిస్తూ ఈ నివేదికను విడుదల చేసింది.**


మార్కెట్ స్తబ్ధుగా ఉన్నప్పటికీ పెట్టుబడిని పెంచే మెరుగైన వేదికగా రియల్ ఎస్టేట్ రంగమే నిలుస్తోందని తేలింది. ఏడాదిన్నర కాలంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రభావితం చేసే బ్యాంకు వడ్డీ రేట్లు పెరిగినా... స్థిరాస్తి కొనుగోలు చేయడమే ఉత్తమంగా భావిస్తున్నారు. పెట్టుబడుల పరంపర, సానుకూలమైన ప్రభుత్వాలు, దేశంలోని అన్ని ప్రధాన మెట్రో నగరాలు రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రభావితం చేస్తున్నాయని నివేదికలో పేర్కొన్నారు. కరోనా సమయంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఈ రంగంపై మరింత విశ్వాసం పెరిగిందని తేలింది. 48శాతం మంది రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకే మెజార్టీ జనాలు ప్రాధాన్యతనిచ్చారు. ఆ తర్వాతే ఫిక్స్‌డ్ డిపాజిట్లు(19శాతం), స్టాక్స్(18శాతం), బంగారం(15శాతం)వంటి వాటిపై పెట్టుబడికి సిద్ధంగా ఉన్నామని సర్వేలో తేలింది.

# నార్త్ –ఈస్ట్ సిటీ వేదికగా పెట్టుబడుల వెల్లువ

### వచ్చే ఐదేళ్లలో భారీ పెట్టుబడులకు అవకాశం

### కొల్లీర్స్ తాజా అధ్యయనంలో వెల్లడి





అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులు, విదేశీ కంపెనీల కార్యాకలాపాలు, నలుదిశల విస్తరిస్తున్న నగర పరిధితో పెట్టుబడులకు హైదరాబాద్ సురక్షితమైన, పుష్కళమైన అవకాశాలకు వేదికగా నిలుస్తోంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ అధ్యయన సంస్థ కోల్లీర్స్ , హైదరాబాద్ స్థితిగతులను పరిశీలించి తాజాగా ప్రత్యేక నివేదిక విడుదల చేసింది. ఇందులో హైదరాబాద్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందడంతోపాటు, ఇక్కడ స్థిర నివాసాలకు ఎంతో అనుకూలమైనది పేర్కొంది. దీంతోనే తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి మెరుగైన జీవన ప్రమాణాలను కలిగి ఉన్న హైదరాబాద్ వైపు వస్తున్నారని తేలింది. ఉన్నత విద్యావకాశాలు, మెరుగైన ఉపాధి ఉద్యోగ సదుపాయాలు, వాణిజ్య సౌకర్యాలతో హైదరాబాద్ భూములపై భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని తేలింది. అయితే ఈ జాబితాలో అత్యంత అనుకూలమైన ప్రాంతంగా హైదరాబాద్ నగరంలోని నార్త్ ఈస్ట్ సిటీ ఎంతో అనుకూలంగా ఉందని, వచ్చే ఐదేళ్లలో ఊహించని స్థాయిలో అభివృద్ధి జరిగే అవకాశాలు ఉన్నాయని నివేదికలో పేర్కొంది. నలుమూలాల విస్తరిస్తున్న హైదరాబాద్ అభివృద్ధిని అంచనా వేసిన కొల్లీర్స్ సంస్థ... మేడ్చల్, షామీర్ పేట్, కొంపల్లి ప్రాంతాల్లోని భూములకు అనూహ్య స్పందన ఉంటుందని అంచనా వేసింది. వచ్చే పదేళ్లలో ఇక్కడ భూములు భారీగా పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఒకసారి ఈ ప్రాంతంలో భూములు కొనుగోలు చేసి కొంతకాలం ఎదురుచూస్తే భారీ మొత్తంలో లాభాలను ఆర్జించడానికి ఆస్కారం ఉంటుందని, నగరంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇటు వైపు అందుబాటు ధరల్లో భూములు ఉండటమే కారణంగా కొల్లీర్స్ ఇండియా నివేదికలో తెలిపింది.

**అన్ని నగరాల్లో అధ్యయనం...**

హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న పలు మెట్రో నగరాల రియల్ ఎస్టేట్ మార్కెట్ స్థితిగతులపై కొల్లీర్స్ అధ్యయనం చేసింది. మహారాష్ట్రలోని నేరల్ - మాథెరన్, గుజరాత్‌లోని సనంద్‌నల్సరోవర్, చెన్నై సమీపంలోని ఈసీఆర్ ఇంజాబక్కమ్‌కోవళం, కోల్‌కతా దగ్గర్లోని న్యూ టౌన్ రాజర్‌హట్ లాంటి ప్రాంతాలు కూడా హైదరాబాద్ తరహాలో భూముల ధరలు భారీగా పెరిగేందుకు అవకాశాలు ఉన్నాయని, రానున్న రోజుల్లో భారీ మొత్తంలో లాభాలు నమోదు అవుతాయని శాస్త్రీయంగా అధ్యయనం చేసిన ఫలితాలతో పేర్కొంది. ఇండ్లు, ప్లాట్లు, వీకెండ్ హోమ్స్ కు భవిష్యత్తులో భారీ స్థాయిలో పెట్టుబడులను ఆకర్షిస్తాయని తెలిపింది.

# నోటీసులకు స్పందించకపోతే జరిమానాలే

### కఠిన చర్యలకు సిద్ధమైన టీఎస్ రేరా యంత్రాంగం

### నిబంధనలు అతిక్రమించిన రియల్ సంస్థలకు భారీ జరిమానా

నిబంధనలు అతిక్రమిస్తే నోటీసులే కాదు, భారీ జరిమానాలకు ఉంటాయని రేరా యంత్రాంగం స్పష్టం చేస్తోంది. ఇప్పటివరకు షోకాజ్ నోటీసులతో సరిపెట్టినా... పద్ధతి మార్చుకోని సంస్థల కొమ్ములు విరిచేలా ప్రత్యేక చర్యలకు టీఎస్ రేరా యంత్రాంగం సిద్ధం అవుతుంది. ఈ క్రమంలో షోకాజ్ నోటీసులకు స్పందించకుండా, రేరా విచారణలకు హాజరు కాకుండా, నిబంధనలు పాటించని సంస్థలపై కఠిన చర్యలకు దిగుతుంది. ఈ మేరకు గతంలో నోటీసులు జారీ చేసిన సంస్థలను విచారిస్తూనే... పద్ధతి మార్చుకోని రియల్ ఎస్టేట్ సంస్థలకు భారీ మొత్తంలో నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తోంది. తాజాగా సాహితీ బిల్డర్స్, కేశినేని డెవలపర్స్‌తోపాటు సాయిసూర్య డెవలపర్‌కు మొత్తంగా రూ. 17.50 కోట్ల జరిమానాలు విధించింది. 15 రోజుల్లో జరిమానాలను చెల్లించకపోతే టీఎస్ రెరా 59 (2) ప్రకారం మరింత జరిమానాలతోపాటు, మూడేళ్ల జైలు శిక్షను విధించే అవకాశం ఉందని రేరా వర్గాలు వెల్లడించాయి.

టీఎస్ రేరాకు శాశ్వత చైర్మన్ నియామాకం తర్వాత కార్యకలాపాలు వేగవంతం అవుతున్నాయి. నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహారిస్తూనే... అక్రమాలకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ సంస్థల తోకలు తెంపుతున్నారు. ఇప్పటివరకు సంస్థలకు నోటీసుల జారీ చేసే పర్వాన్ని చేపట్టిన రేరా యంత్రాంగం... తాజాగా నిబంధనల విషయంలో ఏమాత్రం రాజీపడకుండా నిబంధనల ప్రకారం భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తున్నారు. ఈ క్రమంలో రేరా నిబంధనలను అమలు చేయకుండా క్రయవిక్రయాలు జరుపుతున్న సాహితీ గ్రూప్ గతంలో నోటీసులు జారీచేసింది. అయితే నోటీసులు జారీ చేసిన ఏమాత్రం స్పందించకపోవడంతో సాహితీ ప్రాజెక్టులను విశ్లేషించి ఏకంగా రూ. 10.74 కోట్ల జరిమానా విధించింది. అదేవిధంగా జూబ్లీహిల్స్ చెక్ పోస్టు సమీపంలో చేపట్టిన ప్రాజెక్టు విషయంలో మంత్రి డెవలపర్స్ కంపెనీ నివేదికలు సమర్పించని కారణంగా రేరా నిబంధనల ప్రకారం రూ. 6.50 కోట్లను విధిస్తూ టీఎస్ రెరా ఆదేశించింది. అపరాధ రుసుము చెల్లించకపోతే సెక్షను 63 క్రింద మరోసారి చర్యలు ఉంటాయని హెచ్చరించింది. సాయిసూర్య డెవలపర్స్ సంస్థ నేచర్ కౌంటీ పేరుతో రేరా రిజిస్ట్రేషన్ లేకుండా ప్లాట్లను అమ్మినందుకు నోటీసులు జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘించినందుకు రూ. 25లక్షలు జరిమానా కట్టాలన్ని ఆదేశించింది. రేరా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తే హైదరాబాద్ నగరంలో రియల్ అమ్మకాలు పెరగడంతోపాటు, మార్కెట్‌పై మరింత విశ్వాసం పెరుగుతుందని, దీంతో కొనుగోలుదారుల పెట్టుబడి సురక్షితంగా ఉంటుందని పలువురు నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో నిబంధనలను అమలు చేయగలిగితే... అక్రమాలకు కళ్లెం పడుతుందని, సోషల్ మీడియా వేదిక జరుగుతున్న గుప్త అమ్మకాలపై దృష్టి పెడితే మరిన్ని సంస్థల బాగోతాలు వెలుగులోకి వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.



## క్రీడా స్ఫూర్తి ని ప్రపంచానికి చాటి చెప్పిన 'అభినవ్'

**కోదాడ, విశాల భారతి:** అభినవ్ మృతితో దేశం మంచి క్రీడాకారుని కోల్పోయిందని పలువురు పట్టణ ప్రముఖులు అన్నారు. శనివారం అభినవ్ 22వ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అభినవ్ విగ్రహానికి వారి తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణాలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెస్ చిచ్చర పిడుగు, ఆసియన్ ఛాంపియన్ మేకల అభినవ్ 20 ఏళ్ల క్రితం క్రీడా జగత్తులో ధ్రువ తారాగా మెరిసిన అభినవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం క్రీడా జగత్తుకు తీరని లోటు అన్నారు. అభినవ్ స్ఫూర్తితో కోదాడ నుండి భావి క్రీడాకారులు చెస్ లో రాణించాలన్నారు. కోదాడ ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింప చేసిన అభినవ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అనంతరం నయా నగర్ లో మేకల అభినవ్ పేరిట ఉన్న వీధి ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అభినవ తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణ, సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, ఎంఈఓ సలీమ్ షరీఫ్, చెస్ కరుణాకర్, దొంగరి వెంకటేశ్వర్లు, పైడిమర్రి సత్తిబాబు, చందు నాగేశ్వరరావు, గుండెల సూర్యనారాయణ, సుంకరి అజయ్ కుమార్, రామినేని శ్రీనివాసరావు, దొంగరి శ్రీనివాస్, అంగీ రేకుల నాగార్జున, చందర్ రావు, తిపిరిశెట్టి సుశీల, రాజు, డాక్టర్ బ్రహ్మం, చింతాబాబు, పలువురు కౌన్సిలర్లు, క్రీడాకారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది

**మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు**




**మిర్యాలగూడ, విశాలభారతి :** వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. చెవి, ముక్కు, గొంతు (ఈఎన్టీ) వైద్యుల రాష్ట్ర స్థాయి సదస్సు మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాస్కర్ రావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత దేశ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను సృష్టిస్తున్నదని అన్నారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూ తెలంగాణ రాష్ట్రం ప్రతియేటా పదివేల మంది వైద్యులను తయారు చేసే స్థాయికి చేరుకున్నదని అన్నారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్ర వైద్యరంగం పురోగమించడం తెలంగాణకు గర్వకారణమని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వైద్యాన్ని చేరువచేసే దిశగా ప్రతి జిల్లాకొక మెడికల్ కాలేజీ అనే లక్ష్యానికి చేరువలోకి తెలంగాణ రాష్ట్రం చేరుకున్నదన్నారు. గతంలో కేవలం 5 కాలేజీలు ఉంటే ప్రస్తుతం 26కు చేరుకున్నామని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో మరో 8 వైద్య కాలేజీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్నదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా మొత్తం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండేటట్లుగా రాష్ట్ర క్యాబినెట్ అమోదించింది. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. 2014 లో 2,850 వైద్య సీట్లు (ఎంబీబీఎస్) మాత్రమే తెలంగాణలో ఉండేవని, ప్రస్తుతం 8,515 మెడికల్ సీట్లు తెలంగాణలో ఉన్నాయని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ ఇబ్బందులను గుణపాఠంగా తీసుకుని మెడికల్ ఇన్ ఫ్రాస్టక్చర్ ను బలోపేతం చేస్తూ వైద్యరంగంలో మౌలిక వసతులను గుణాత్మకంగా అభివృద్ధి చేసుకుంటున్నామని అన్నారు. 500 టన్నుల ఆక్సిజన్ ను కూడా తెలంగాణలో తయారు చేసుకుంటూ ఆ దిశగా స్వయం సమృద్ధి సాధిస్తున్నామని అన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు మొత్తం 50 వేల పడకలను ఆక్సిజన్ బెడ్స్ గా తయారు చేసుకుంటున్నామని అన్నారు. 10వేల సూపర్ స్పెషాలిటీ బెడ్స్ కూడా అందుబాటులో ఉండేటట్టు సీఎం కేసీఆర్ ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైద్యులు శేఖర్ రెడ్డి, రాకేశ్, నాగార్జున రెడ్డి, వంశీ, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు బీఆర్ ఎస్ మండల స్థాయి సమావేశం

**బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఐతగోని వెంకన్న**

**శాలిగౌరారం, విశాలభారతి:** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 29న మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి పర్యటన ఉన్నందున ఈ నెల 24 న శాలిగౌరారం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐతగోని వెంకన్న తెలిపారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ సమావేశానికి జడ్పీటీసీ, ఎంపీటీసీలు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు సకల సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

## రాజకీయ కక్ష సాధింపుతోనే చంద్రబాబు అరెస్ట్



**తుంగతుర్తి, విశాల భారతి:** ఏపీ సీఎం జగన్ రాజకీయ కక్ష సాధింపు చర్యతోనే ప్రాథమిక ఆధారాలు లేకుండా అర్ధరాత్రి చంద్రబాబు అరెస్టు చేశారని మాజీ ఎంపీటీసీ గుండగాని దుర్గయ్య అన్నారు. శనివారం గానుగుబండ గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి పట్ల పోలీసులు తీరు దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ తప్పు చేయని నాయకులను జైల్లో పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను వైసిపి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఏద్దేవా చేశారు. కనీసం తమ నాయకుడికి మద్దతు తెలిపేందుకు టిడిపి నేతలను బయటకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు అని... అసలు శాంతి భద్రతలకు వైసిపి సంబంధం ఏంటి అని ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో అరాచకాలు జరుగుతుంది వైసీపీ వల్లనేనని అన్నారు. అటు వైసిపి నాయకులు అక్రమ దౌర్జన్యాలను ప్రశ్నించడం తప్ప అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సూర్య ప్రకాష్ వెంకన్న లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీలో చేరిన లక్ష్మణ్ తండా సర్పంచ్

**దేవరుప్పుల, విశాల భారతి:** మండలంలోని లక్ష్మణ్ తండా బీఆర్ఎస్గ్రామ సర్పంచ్ భూక్యా వీరేశ్‌నాయక్, వార్డు సభ్యుడు భూక్యా సుందర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు భూక్యా మల్లేశ్ నాయక్, భూక్యా అనిల్ నాయక్ లు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్ నాయక్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో తొర్రూరు పట్టణంలోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## గణేశ్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**పాలకుర్తి, విశాల భారతి:** పాలకుర్తి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి కాలనీ లో గణేశ్‌యూత్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి మేజర్ గ్రామ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పాలకుర్తి ఎస్సై తాళ్ల శ్రీకాంత్ వార్డు సభ్యుడు వీరమనేని హనుమంతరావు మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్ ఖాన్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, కడుదుల కరుణాకర్‌రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మంది భక్తులు పాల్గొన్నారు. గణేశ్‌యూత్ కమిటీ గౌరవ అధ్యక్షుడు గుల్ల రమేష్ అధ్యక్షుడు పెండ్యాల రాములు, ఉపాధ్యక్షుడు ఎండీ మాశుక్ కార్యదర్శి కొత్తకొండ వాసు, ప్రధాన కార్యదర్శి గూడూరు రమేశ్, బత్తుల స్వామి, ట్రెజరర్ జీడి సమ్మయ్య, ముతోజు రాము ముఖ్య సలహాదారులు ల్యాబ్ వెంకన్న బత్తుల కృష్ణ బత్తుల శ్రీను అక్కినేపల్లి శ్రీధర్ పెండ్యాల అనిల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## 40 ఏండ్లుగా ఘనంగా గణేశ్ నవరాత్రులు

**మున్సిపల్ మాజీ చైర్మన్ జహంగీర్**

**భువనగిరి టౌన్, విశాల భారతి :** భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ అరుంధతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 ఏండ్లుగా గణేశ్‌నవరాత్రి ఉత్సవాలు కుల మతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, పట్టణంలోనే ప్రత్యేకతగా అరుంధతి యూత్ గణేశ్‌నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. పట్టణ ప్రజలు గణేష్ నిమజ్జన శోభయాత్ర శాంతి యుతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గొపె బాబు , ట్రెజరర్ బర్రె నరేందర్ ప్రధాన కార్యదర్శి దర్గాయి గణేష్, సభ్యులు కరకాల సుదర్శన్ కొల్లూరు రాజు , ఈశ్వర్ బాబు నర్సింగరావు, సంపత్, మల్లేశ్, కిరణ్, మహేశ్, తరుణ్, రాము రాజు, నవీన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



## విజయ్ కుమార్ మృతి ప్రజా ఉద్యమానికి తీరని లోటు

**నివాళి అర్పించిన న్యూడెమోక్రసీ నేతలు చలపతిరావు, డేవిడ్**

**కోదాడ, విశాల భారతి:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి వక్కవంతుల విజయకుమార్ అని సీపీఐఎంఎల్‌న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జేవీ చలపతిరావు అన్నారు. వక్కవంతుల విజయ్‌కుమార్ విద్యార్థిదశ నుంచి విప్లవ విద్యార్థి ఉద్యమంలో కొనసాగి ఉద్యమ వనమాలు నేర్చుకొని న్యాయవాదిగా కోదాడలో స్థిరపడి ఒకవైపు న్యాయం కోసం పోరాడుతూ, మరో వైపు తెలంగాణ ఉద్యమం కోసం తన వంతు కర్తవ్యాన్ని పోషించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. విజయ్ కుమార్ మృతి ప్రజా ఉద్యమానికి తీరని లోటు అన్నారు. వక్కవంతుల విజయకుమార్ మృత దేహానికి పలు పార్టీల నాయకులు, మిత్రులు, న్యాయవాదులు, బంధుమిత్రుల పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వక్కవంతుల నాగార్జున అధ్యక్షత వహించారు. ఈ సభలో పలు పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు. విజయ్ కుమార్ పార్థివ దేహానికి న్యూ డెమోక్రసీ జెండా కప్పి నివాలర్పించారు న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో భారీ సంఖ్యలో ప్రజలు అభిమానులు, పార్టీ నాయకులు, కొక్కిరేణి గ్రామ ప్రజలు పాల్గొని కామ్రేడ్ వక్కవంతుల విజయ్ కుమార్ అమర్ హై, విజయ్ కుమార్ కు విప్లవ జోహార్లు అనే నినాదాలతో ముందుకు సాగింది అంతిమ యాత్ర. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, తెరాస మాజీ ఇన్చార్జి శశిధర్ రెడ్డి, వెర్నేని బాబు, సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, ప్రజాపంధా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, ఐ ఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**ఆమనగల్లు, విశాల భారతి:** శాంతియూత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఆమనగల్లు మండల స్థానిక ఎస్సై బాల్ రామ్ నాయక్ అన్నారు. ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా, శంకర్ కొండ తండా గ్రామ పంచాయతీల మధ్య ఉన్న కత్వా వాగు చెరువు, అమనగల్లు సురసముద్రం గణేష్ నిమజ్జనం ఏర్పాటు పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై బాల్ రామ్ నాయక్ మాట్లాడుతూ నిమజ్జనం సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. గణేష్ నిమజ్జన వేడుకల్లో భాగంగా చెరువు వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై పోలీసులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లేష్, విజయ్ రాథోడ్, కిషన్, భీమ, నవీన్, వినోద్, వసంత్, గోపి, సీతారాం, శ్రీను, రమేష్, చంటి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన 'ఎర్రబెల్లి'**

**పాలకుర్తి, విశాల భారతి :** పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం ఉప్పర గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు జిలకర సైదులు, వెంకటరమణ, బ్రహ్మయ్య , దేవేందర్ పలువురు కార్యకర్తలు అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దుంపల వేణు, షరీపుద్దీన్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి దయాకర్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలకుర్తి లోని మంత్రి క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో వారంతా బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులు అయి ఇతర పార్టీల నుంచి భారీగా బీఆర్ఎస్ లోకి చేరికలు జరుగుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం దక్కుతుందన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము బిఅర్ ఎస్ లో చేరామన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి విజయం కోసం పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, ధర్మ పాల్, సోమయ్య, ఈశ్వర్, పాశం రమేశ్ , పరశురాం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## మిలాద్ ఉన్ నబీ ర్యాలీని ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఆమనగల్లు, విశాల భారతి :** ప్రశాంత వాతావరణంలో మిలాద్ ఉన్ నబీ (మహమ్మద్ ప్రవక్త జన్మదినం) సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించే ర్యాలీని ప్రతి ఒక్కరూ సహకరించుకుంటూ శాంతియుతంగా జరుపుకోవాలని ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఆమనగల్లు ఎస్సై బలరాం ఆధ్వర్యంలో ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముస్లిం పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ర్యాలీ సందర్భంగా ఎదురయ్యే సమస్యలను పోలీసులకు వివరించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించుకోవాలని సూచించారు. ఈనెల 28న నిర్వహించే మిలాద్ ఉన్ నబీ ర్యాలీని గణేష్ నిమజ్జనం సందర్భంగా వాయిదా వేసుకుంటున్నట్లు ముస్లిం పెద్దలు ప్రకటించారు. అక్టోబర్ 1న మిలాద్ ఉన్ నబి ర్యాలీనీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు వారు తెలిపారు. ర్యాలీ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీల అధ్యక్షులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.




## శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

**ధర్పల్లి, విశాల భారతి:** శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ మహిళా విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం ఎంఎంజే క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ధర్పల్లి సత్యసాయి సదన్ లో శనివారం విజయవంతంగా మహిళలకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో సుమారు 150 మందికి క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ విభాగం ఇంచార్జి భాస్కరరావు, జిల్లా సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు శ్రీనివాస్, గ్రామ సేవ మహా యజ్ఞం ఇన్చార్జి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా విభాగం ఇంచార్జి పుష్పలత, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు చిలుక శంకర్ నల్ల చిన్నయ్య బండి గంగాధర్, వాల్గోట్ గంగాధర్, మోతే రాజన్న, మహిళా విభాగం జిల్లా యూత్ ఇన్చార్జి వినీత, జ్యోతి, మోతె రాజమణి, నవనీత, మంతెనలక్ష్మి, చిలుక రాజమణి, కర్క నర్సవ్వ కార్యక్రమం లో పాల్గొన్నారు.





# కేసీఆర్ తోనే తెలంగాణ పల్లెల్లో అభివృద్ధి

- **కాంగ్రెస్ కు హైకమాండ్ ఢిల్లీ వయా బెంగళూరు**
- **బీజేపీ హైకమాండ్ ఢిల్లీ వయా గుజరాత్**
- **కేసిఆర్ కు హైకమాండ్ తెలంగాణ ప్రజలు**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం అంక్సాపూర్, పడగల్ గ్రామాల్లో సుమారు రూ.17 కోట్ల విలువగల పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అంక్సాపూర్, పడగల్ గ్రామాల ప్రజలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామ ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ అంక్సాపూర్, పడగల్ గ్రామ అభివృద్ధి చూస్తుంటే మనసుకు ఎంతో ఆనందం కలుగుతున్నదని హర్షం వ్యక్తం చేశారు. తాను చిన్నప్పుడు సైకిల్ మీద తిరిగిన మట్టి రోడ్డు ఎమ్మెల్యే అయ్యాక డాంబర్ రోడ్డు అయ్యిందని, ఇప్పుడు డబుల్ రోడ్డు అవుతుందని అన్నారు. అంక్సాపూర్ సట్టి తీర్థాలకు ఎడ్ల బండి మీద వచ్చి మూడు రోజుల పాటు అక్కడే తన మేనత్త ఇంట్లో ఉండే వారిమని అప్పటి జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. ఒక్క ఈ గ్రామంలోనే 39కోట్ల అభివృద్ధి చేశామని తెలిపారు. 750 మందికి 11కోట్ల రూపాయల పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. సొంత జాగ ఉండి ఇండ్లు లేని అర్హులైన పేదలకు విడతల వారీగా నిరంతరాయంగా గృహ లక్ష్మి కింద 3లక్షలు ఇస్తామని వెల్లడించారు. సీఎం కేసిఆర్ తోనే తెలంగాణ పల్లెల్లో అసాధారణ అభివృద్ధి సాధ్యమయ్యిందని అన్నారు. 36వేల కోట్ల రైతు రుణమాఫీ ఘనత ఒక్క సీఎం కేసిఆర్ కే దక్కుతుందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇంత సాహసం చేయ లేదని అన్నారు. రైతుబంధు లాంటి పథకంతో రైతులకు ఆర్థిక భరోసా ఇయ్యాలన్న కనీస ఆలోచన ఏ నాయకుడు చేయ లేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల కథ కూడా ఎంపి అర్వింద్ బాండ్ పేపర్ లాంటి ఉత్తి మాటే అని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ కు హైకమాండ్ ఢిల్లీ వయా బెంగుళూరు అయితే, బీజేపీ కి హైకమాండ్ ఢిల్లీ వయా గుజరాత్ అని అన్నారు. కానీ సీఎం కేసిఆర్ కు తెలంగాణ ప్రజలే హైకమాండ్ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోటపాటి నర్సింహ నాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆర్డీవో వినోద్ కుమార్, ఏసిపి జగదీష్ చందర్, పలువురు మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురడి రెడ్డికాపు సంఘం ఆధ్వర్యంలో అన్నదాన సత్రం

**ధర్పల్లి, విశాల భారతి:** గత పది సంవత్సరాల నుండి వినాయకుని మండపం వద్ద యజ్ఞ హోమాలు నిర్వహించి అనంతరం అన్నదాన సత్రం నిర్వహిస్తున్నామని గురడి రెడ్డి కాపు వినాయక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నల్లసారిక హన్మంత్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన సత్రాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన సత్రానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పీసు రాజ్ పాల్, విడిసి చైర్మన్ అర్గుల రాజేశ్వర్, ఆర్మూర్ ప్రవీణ్, రంజిత్, జియర్ వెంకటి, నల్ల గంగారెడ్డి, సోము రంజిత్, వెంకట్ రాజు, వెంకటేష్, మామిడి కోటేశ్వర, సాయ రెడ్డి, కరోడ్ పతి, మిట్టపల్లి ప్రభాకర్, వెంకటి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛతాహీ సేవ పక్షోత్సవా

**ధర్పల్లి, విశాల భారతి:** స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ధర్పల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం శనివారం ధర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించామని ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, డాక్టర్ శశిధర్, పంచాయతీ సెక్రెటరీ సైఫోద్దీన్, వైద్య సిబ్బంది మురళి, వాజిద్, కృష్ణ, రాహుల్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## భీమ్‌గల్ మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత తెలిపారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆదేశాలతో చైర్మన్ సూచనల మేరకు ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో క్యాంపు ఏర్పాటు చేశారు. నిత్యం మున్సిపాలిటీ కోసం అహర్నిశలు శ్రమపడుతున్న కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయించడంతో పాటు వారికి కావాల్సిన మందులను అందించారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బందితో పాటు మహిళా సంఘాల సభ్యులకు ఆరోగ్య పరీక్షలు జరిపి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రాజేందర్, కన్నె సురేందర్, కౌన్సిలర్లు బోదిరే నర్సయ్య, సతీష్‌గౌడ్, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఖరీఫ్ పంటలను కాపాడాలి

**– మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**

**మునగాల, విశాల భారతి :** సాగర్ నీటిని మొదటి జోన్ కు విడుదల చేసి ఖరీఫ్ పంటలను కాపాడాలని కోరుతూ మునగాల హెడ్ రెగ్యులేటర్ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ వద్ద కాంగ్రెస్ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నాలో కోదాడ మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు పద్మావతి రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ నీటిని విడుదల చేయకపోవడం మూలంగా వేల ఎకరాల భూమి బీడులుగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సాగర్ నీటిని మొదటి జోన్ కు విడుదల చేసి ఖరీఫ్ పంటలను కాపాడాలని కోరారు. లేని పక్షంలో రైతులతో కలిసి మహా ధర్నాను హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి పద్మావతి రెడ్డి మునగాల హెడ్ రెగ్యులేటర్ వద్ద కాల్వలోకి దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం, గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు అలిగే ప్రవీణ్ కొద్దీ రోజుల క్రితం గుండె పోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ శనివారం వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కంగ్టి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చందర్ రెడ్డి, చెన్న బసప్ప, అల్లుల సాయిలు , కాలే రాంగొండ, అస్టటూరు నర్సప్ప, సంతోష, లక్ష్మణ్, లోండే నర్సింలు, మాజీ సర్పంచ్ శంకర్, ప్రకాష్, మొగులాప్ప ఉన్నారు.



## విశేష పుష్పాలంకరణతో గణనాథులు

**ఆమనగల్లు, విశాల భారతి:** గణనాథుడికి విశేషంగా పూజ కార్యక్రమాలు జరిగాయి. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. విశేష పుష్పాలంకరణతో గణనాథుడు భక్తులకు దర్శనమిచ్చారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఆమనగల్లు మున్సిపాలిటీలోని ఆరో వార్డు సాయి నగర్ కాలనీలో సాయి నగర్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడికి ఆమనగల్ బీ జే పీ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్, బిఆర్ఎస్ నాయకుడు ఉప్పల రాములు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుడికి సర్వాంగ, సుందరంగా మండపాలను అలంకరించి విద్యుత్ దీపాలతో చేసిన అలంకరణ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బాలు, నవీన్, శివ, చందు, ఆంజనేయులు, వెంకటయ్య, రవి, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

**సంకటోనీపల్లి గ్రామంలో..**

గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా ఆమనగల్లు మున్సిపాలిటీ లోని సంకటోనీపల్లి గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యములో ఏర్పాటుచేసిన వినాయకునికి ఆమనగల్లు ఎస్సై బలరాం, కౌన్సిలర్ కమటం ఎం రాధమ్మ వెంకటయ్య దంపతులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ యాదయ్య, గ్రామస్తులు కమటం బాలయ్య, ధనుంజయ్య, అనంతరాములు, యాదగిరి, సూర్యనారాయణ, దేవరశెట్టి మహేష్, బాలకిష్టయ్య, రవి, కిష్టయ్య, పర్వతాలు, శ్రీకాంత్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# చెట్ల పొదల తొలగింపు

**బాల్కొండ, విశాల భారతి:** స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం భీమ్‌గల్ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో చెట్ల పొదలను తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పాటించడం ద్వారా ఎలాంటి వ్యాధులు దరి చేరవని తెలిపారు. కనీసం వారంలో ఒకరోజు పరిసరాల పరిశుభ్రత పై ద్రుష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో స్వామి, ఎంపీవో గంగమొహన్, ఏపీవో నర్సయ్య, ఐకేపీ ఏపీఎం కుంట శ్రీనివాస్ తో పాటు ఐకేపీ, ఉపాధి హామీ, ఎంపీడీఓ సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపాలిటీకి ఐదు కోట్లు మంజూరు


నారాయణఖేడ్, విశాల భారతి: నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధికి మరో 5 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాజీబ్, అభిషేక్, శెట్కర్, లయక్ అంబదాస్, విజయ్ మాజిద్ పాల్గొన్నారు.

## తాను చనిపోయి ఏడుగురికి ప్రాణం పోసిన పెంటయ్య మహోన్నతుడు



**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప**

**నారాయణఖేడ్, విశాల భారతి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పెంటయ్య చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ తో మరణించాడు. దీంతో జీవన్ దాన్ ద్వారా పెంటయ్య అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చిన ఆయన కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప అభినందించారు. ఆయన అవయవ దానం ద్వారా 7 గురి ప్రాణాలు కాపాడిన సిర్గాపూర్ BJYM మండల ప్రధాన కార్యదర్శి పెంటయ్య మహోన్నతుడు అని సంగప్ప అన్నారు. సిర్గాపూర్ లో పెంటయ్య పార్థీవ దేహానికి సంగప్ప నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాల్సిందిగా భగవంతుడి ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు. సంగప్ప వెంట బిజెపి నాయకులు పీరప్ప, గోవింద్ పటేల్, రజినీకాంత్, సాయిరాం, గోపాల్ రెడ్డి, కాశీనాథ్ ముదిరాజ్ ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరం పేట్ మండలం కొత్త పేట్ గ్రామానికి చెందిన మాజీ విద్య కమిటీ చేర్మెన్ మల్లేశం, బిఆర్ఎస్ మాజీ ప్రెసిడెంట్ సంగారెడ్డి రమేష్, గోపాల్ సాయిలు, గోపాల్ రెడ్డి సాయిలు, మీడియా కో ఆర్డినేటర్ విజయ్ ఆధ్వర్యంలో నాగేష్ షేట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కె శ్రీనివాస్ వీరికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరం పేట్ యూత్ కాంగ్రెస్ నాయకులు భాను గౌడ్, జహంగీర్, తాహిర్, సాయిలు పటేల్, సాయిలు, మారుతీ రెడ్డి, గోపాల్, సంగారెడ్డి, బస్వారాజ్, నగరత్నం, చందర్, తుకరం రెడ్డి, కొండల్ రెడ్డి, ఉదయ్ షేట్కార్, సర్దార్ నాయక్, గుత్తి రామేష్, మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్, భక్షిరాం దావీద్, మారుతీ ఇతరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎకరానికి పెట్టుబడి సాయం పెంపు

**కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పల్లికొండ గ్రామంలో పల్లె పల్లెకు గుండె గుండెకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టికి అండగా ఉండి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం 15వేలకు పెంచుతామని తెలిపారు. అలాగే రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఆడబిడ్డలకు 5వందలకే గ్యాస్ సిలిండర్, భూమి లేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12వేలు, ప్రభుత్వం వచ్చిన తొలి యాడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి చెల్లిస్తామని తెలిపారు. ఇళ్ళు లేని వారికి ఇళ్ళు కట్టుకోవడానికి 5 లక్షల సాయం అందిస్తామని అన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టికి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి భద్రతే మా లక్ష్యం

- ఎస్పీ చంద్రమోహన్
- ప్రయాణికుల మహిళ భద్రత కోసం 'అభయ అప్లికేషన్'

**బయ్యారం, విశాల భారతి:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మహిళల రక్షణ కోసం మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ శనివారం కోదండ రామ ఫంక్షన్ హాల్, బయ్యారం ఆవరణలో మహిళలకు అత్యవసర సమయాల్లో భద్రతకు భరోసా కల్పించేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ 'మీ భద్రతే మా లక్ష్యం' అనే నినాదం తో 'అభయ' (సేఫ్ ఆటో) మొబైల్ అప్లికేషన్ ను మహబూబాబాద్ ఎస్పీ జి. చంద్రమోహన్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా పోలీస్ పరిధిలో ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు సురక్షితంగా, పూర్తి రక్షణ తో ప్రయాణించేందుకు ఈ యాప్ ను ఆవిష్కరించడం జరిగిందని ఆపద సమయంలో అభయ్ యాప్ ను సద్వినియోగం చేసుకొని జరగబోయే ప్రమాదాలు నివారించవచ్చని, ప్రయాణ సమయాల్లో ఆకతాయిగా వ్యవహరించే డ్రైవర్ల ఆటకట్టించేందుకు మహబూబాబాద్ జిల్లా పోలీస్ పరిధిలో.. వెహికల్స్‌కు క్యూఆర్ తో కూడిన యూనిక్ నెంబర్స్ ఏర్పాటు చేశామన్నారు. ఆటోలకు క్యూఆర్ కోడ్‌తో మహిళల



భద్రతకు భరోసా కలుగుతుందని ఎస్పీ అన్నారు. మహిళలు ఏ సమయంలో నైనా సురక్షితంగా ప్రయాణించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. క్యూఆర్ కోడ్ (క్విక్ రెస్పాన్స్) విధానంలో ఆటో యజమాని/డ్రైవర్ కి సంబంధించిన పూర్తి వివరాలు ఉంటాయి. ఆ వాహనం యొక్క పూర్తి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్ కి కమాండ్ కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేయబడి ఉంటాయి. ఆటో లో డ్రైవర్ కి వెనుక భాగంలో క్యూ ఆర్ కోడ్/యూనిక్ నెంబర్ బోర్డు అమర్చడం జరుగుతుంది. స్మార్ట్ ఫోన్ ఉన్న వారు క్యూ ఆర్ కోడ్ స్కానర్ అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకోవాలి. వాహనం ఎక్కే ముందు, ప్రయాణికులు డిజిటల్ బోర్డ్ క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేయగానే ఆటో యజమాని/డ్రైవర్ యొక్క వివరాలు రావడం జరుగుతుంది. ఇందులో అత్యవసర కాల్/టెక్స్ట్ మెసేజ్ పంపడం, ట్రేస్ మై లొకేషన్, , ఎమర్జెన్సీ కంప్లైంట్, రేటింగ్ అంశాలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జె. చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ సత్యనారాయణ, గార్ల బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబు రావు, మహబూబాబాద్ రూరల్‌సీఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు .



## చిందుల మధ్య శోభాయాత్ర

**గణపతి బప్పా మోరియా..**
**ఆదా లడ్డూ కాలియా..**



**ఆమనగల్లు, విశాల భారతి:** గణపతి బప్పా మోరియా.. ఆదా లడ్డూ కాలియా.. జై బోలో గణేశ్ మహారాజ్ కీ జై అనే నినాదాలతో పలు మండల గ్రామాలలో పురవీధులు మారుమోగాయి. విశేష పూజలు అందుకున్న గణనాథులు శనివారం నిమజ్జనానికి తరలాయి. ఈ సందర్భంగా శోభయాత్ర నిర్వహిస్తు డప్పు చప్పుళ్లు, కోలాటాలు, యువకుల కేరింతలు, చిన్నారుల చిందుల మధ్య శోభాయాత్ర కొనసాగింది. అనంతరం పలు చెరువులు, కుంటలలో నిమ్మజనం చేశారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ పట్టణములోని 2వ వార్డు పరిధిలోని గోసంగి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, ప్రముఖ న్యాయవాది సంగీత ఖాందేశ్ పాల్గొన్నరు. ఈ మేరకు కమిటీ పెద్దలతో కలిసి భక్తులకు స్వయంగా వడ్డించి దైవ ప్రసాదాన్ని స్వీకరించిన గోసంగి సంఘం అభివృద్ధి కమిటీ అధ్యక్షు రాసురి ప్రవీణ్ కార్యదర్శి, కోశాధికారి కడమంచి సుమన్, నిరగొండ సాయి, పసుల బిక్షపతి, కొండపల్లి అశోక్, భూమేష్ సురేష్, అబ్బులు, మల్లయ్య, ఖాందేశ్ సత్యం, సంఘ సభ్యులు కాలనిలోని వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి మద్దతుగా వినూత్న ప్రచారం

- ఇతర పార్టీల వారు తమ ఇంటికి ప్రచారానికి రావద్దని ఇంటిపై ఫ్లెక్సీ ఏర్పాటు
- బీఆర్ఎస్ ఆర్మూర్ మండల్ యూత్ ఉపాధ్యక్షుడు అగ్గు క్రాంతి

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ ఎమ్మెల్యే పీయూసీ చైర్మన్ నిజామాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డిపై ఓ కుటుంబం తన అభిమానాన్ని చాటుకున్నాది. అన్నా అంటే నేనున్నా అంటూ ఆపద సమయంలో అండగా ఉండే నాయకులు ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అని, రానున్న ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కేనని పేర్కొంటూ ఆర్మూర్ నియోజకవర్గం ఆలూర్ మండల కేంద్రంలో ఆలూర్ గ్రామానికి చెందిన అగ్గు క్రాంతి తన ఇంటికి ఫ్లెక్సీ ఏర్పాటు చేసారు. అలాగే తన కుటుంబంలో ఉన్నటువంటి ఓట్లన్నీ బీఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికే వేస్తామని అందులో పేర్కొన్నారు. ఇతర పార్టీల వారు తమ ఇంటికి ప్రచారానికి రావద్దని అగ్గు క్రాంతి సూచించారు.



## బీఆర్ఎస్‌లో చేరిన లక్ష్మణ్ తండా కాంగ్రెస్ నాయకులు

దేవరుప్పుల, విశాల భారతి: మండలం, లక్ష్మణ్ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బానోత్ దస్రు నాయక్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేవరుప్పుల మండల తండా బాట కార్యక్రమంలో వారంతా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## నిత్యావసరాల సరుకులు పంపిణీ చేసిన మాయాపూర్ సర్పంచ్

**ఆర్మూర్, విశాల భారతి:** ఎమ్మెస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం డొంకేశ్వర్ మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన కాల నరేష్ గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో మరణించాడు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకొని ఆ కుటుంబానికి కొన్ని నెలలకు సరిపడు నిత్యవసరాల సరుకులను, బియ్యాన్ని మాయాపూర్ సర్పంచ్ అనురాధ సుభాష్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ ఫౌండేషన్ నిర్వాహకులు మచ్చర్ల వినయ్, యువ నాయకులు రొడ్డ రవి పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై దాడి

**బాల్కొండ, విశాల భారతి:** పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి నాలుగురిని అదుపులోకి తీసుకున్న సంఘటన మెండోర మండలం నెహ్రూనగర్ గ్రామంలో చోటు చేసుకుంది. మెండోర ఎస్సై జి.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. నెహ్రూనగర్ గ్రామంలో కొంత మంది పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరం పై దాడులు చేసి రూ.1950 స్వాధీనం చేసుకుని 4 వ్యక్తిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మెండోరా పీఎస్ పరిధిలో ఎక్కడైనా పేకాట కానీ చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు చేపడితే పోలీసులకు సమాచారం ఇవ్వగలరని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.



## విఘ్నేశ్వరుడికి విశేష పూజలు

**ఆమనగల్లు, విశాల భారతి :** వినాయక చవితిని పురస్కరించుకొని ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో శనివారం వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వినాయకుడిని నెలకొల్పారు. ఈ సందర్భంగా మండపాల్లో భక్తులు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. కొలువుదీరిన గణనాథునునికి యువ నాయకులు న్యాలపట్ల నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అండెకర్ రాజు, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రవిచందర్ మల్లేష్, రవి కిరణ్, బాలయ్య, శేఖర్, దశరథం, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వికాస్ హైస్కూల్లో ఎన్నికల విన్నర్ 'సఫైర్ హౌస్ '

**కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్**

**తొర్రూర్, విశాల భారతి:** తొర్రూరు పట్టణ కేంద్రంలోని వికాస్ హై స్కూల్ లో నిర్వహించిన ఎన్నికలలో రెండు విభాగాల్లో సఫైర్ హౌస్ గెలుపొందింది. పాఠశాల కౌన్సిల్ ఎలక్షన్స్ లో స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ విభాగాలలో సఫైర్ హౌస్ భారీ మెజారిటీతో గెలుపొందింది. ప్రమాణ స్వీకారం మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు అలాగే పూర్తి కేబినెట్‌కు బ్యాడ్జి ప్రజెంటేషన్, బాధ్యతలను గుర్తు చేస్తూ ప్రమాణం చేయించడం, అలాగే గెలుపొందిన వారికి ఎలక్షన్ ట్రోఫీ ప్రజెంటేషన్, విద్యార్థుల పరేడ్, వివిధ నృత్య ప్రదర్శనలు వంటి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ గెలుపొందిన వారికి బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ రేవూరి వెంకన్న , డైరెక్టర్ కెవి రెడ్డి , ప్రిన్సిపాల్ వేణుమాధవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా విఘ్నేశ్వరుని నిమజ్జనం

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల గ్రామాలలో కోలాటం, డిజే నృత్యాలు, నడుమ విఘ్నేశ్వరుని ఊరేగింపు ఘనంగా నిర్వహించి నిమ్మజనం చేశారు.





## ఘనంగా బమ్మెర పోతన జయంతి

**పాలకుర్తి, విశాల భారతి:** 'ఈనాటి బాలలు రేపటి పోతన లుగా తయారవ్వాలి' అని కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ సహాయ ఆచార్యులు డాక్టర్ పెద్ది వెంకటయ్య అన్నారు. సోమనాథ కళా పీఠం ,పోతన సాహిత్య కళా వేదిక, వాల్మీకి సోమన పోతన వేమన సాహిత్య వేదిక ఆధ్వర్యంలో బమ్మెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భాగవత ఉద్భవ దినం బమ్మెర పోతన జయంతి కార్యక్రమంలో వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు అధ్యక్షతన సోమనాథ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ వాల్మీకి సోమన్న పోతన్న వేమన్న సాహిత్య వేదిక అధ్యక్షులు వేముల వేమన శ్రీ చరణ్ సాయిదాస్ సిద్దిపేట పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షులు మాన్యపు బుజేందర్ కళాపీఠం సలహాదారు వీరమనేని వెంకటేశ్వర్ రావు కార్యదర్శి ఇమ్మడి దామోదర్ కోశాధికారి లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ రాపాక విజయ్ నీడిగొండ అర్చకులు గోపాలకృష్ణ బొమ్మెర పోతన విగ్రహ ప్రధాత కొత్తోజు నాగచారి దేవసాని నగేష్ సాహిత్య అభిమాని సోమ అశోక్ బాబు విద్య కమిటీ చైర్మన్ ప్రాధమిక స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా
# గడప గడపకు పాదయాత్ర

**మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, విశాల భారతి :** గడప గడపకు పాదయాత్రలో భాగంగా 11 వ రోజు పినపాక నియోజకవర్గం రాజుపేట,కొత్త కొండాపురం ,ఏరియాలో 11వ రోజు గడప గడపకు పాదయాత్ర జనప్రభంజనంతో ఘనంగా సాగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి మహిళలు హారతులతో స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి పూల మాలలు వేసి శాలువాతో సన్మానించారు.ప్రతి పేదోడికి అండగా నిలేచే కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేశారు అనంతరం గడప గడపకు పాదయాత్ర లో బాగాంగా ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జరిగే ప్రయోజనాలను ప్రజలకి వివరించారు. పేద ప్రజలకి మేలు జరిగే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పాయం వెంకటేశ్వర్లు అన్నారు. 4000 నెలవారీ పింఛన్ 10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా గురించి గడప గడప కు వివరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం వైస్ ఎంపీపీ కరివేదా వెంకటేశ్వరరావు, ఉప సర్పంచులు పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, విరంకి వెంకట్రావు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, టీవీ సుబ్బారెడ్డి,మాజీ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూరం రవి, మాదాడి రాజేష్, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధుకుమార్,బల్లెం సురేష్,జరుపుల జగన్,కొలపిన్ని మానస, ఉప్పడి అనిత, ఆముదల శ్యామల, స్వరూప, మౌనిక, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



## దళితబంధు పథకంతో అణగారిన దళితుల జీవితాల్లో విప్లవాత్మక మార్పు

**ఆమనగల్లు, విశాల భారతి:** తరాలు మారినా, మారని దళితుల రాతలను మార్చిన మహోన్నత్తుడు కెసిఆర్ అని.. దళిత బందుతో దళిత వాడల్లో వెలుగులు నింపు తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ కు కల్వకుర్తి నియోజకవర్గం దళిత సోదరులు జీవితం అంతా రుణపడి వుండాలని కడ్తాల్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్ చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గానికి రూ. 120 కోట్ల విలువ గల 1200 యూనిట్లు ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఎల్లపుడు బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి, మళ్ళీ భారీ మెజారిటీతో కెసిఆర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి రావడానికి దళితులు అందరు కూడా కృషి చేయాలనీ కోరారు. దళిత బంధు అనేది ఒక పథకం మాత్రమే కాదు, దళితుల అభ్యున్నతి కోసం సాగే ఉద్యమం. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న 'దళిత బంధు' దళితులకు వెలుగు తొవ్వ చూపుతుందని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పథకంతో అణగారిన దళితుల జీవితాల్లో విప్లవాత్మక మార్పునకు అడుగులు పడుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమములో కడ్తాల్ మండల్ జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, Pacs చైర్మన్ గంప వెంకటేష్, జోగు వీరయ్య, ఎంపీటీసీలు ప్రియా రమేష్, సర్పంచులు, సాయిలు, ఉప సర్పంచ్ లు కడారి రామకృష్ణ, సీనియర్ నాయకులు ముత్తి కృష్ణ, కుమార్ గౌడ్, దేవులా, గిరి , అంజి, సురేష్ తదితరులు పాలుగోన్నారు.

# టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యులను బర్తరఫ్ చేయాలి

- గ్రూప్-1 రద్దు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం
- బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రమణ



**భూర్గంపాడు, విశాల భారతి :** టీఎస్పీఎస్సీ పరీక్షా పేపర్లు లీక్ చేసి,వేల కోట్లకు అమ్ముకున్న గజదొంగలు ప్రభుత్వంలో ఉన్నారని నిగ్గు తేలాలంటే సీట్ కమిటీ వల్ల కాదని, ఈ కేసును సిబిఐ కి అప్పగించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కే వీ రమణ ఆరోపించారు. శనివారం గ్రంథాలయంలో విద్యార్థులతో మాట ముచ్చట కార్యక్రమంలో కె.వి రమణ మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న ఏకైక వ్యక్తి బహుజన్ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ అని తెలియజేశారు.అక్రమంగా పరీక్షలు నిర్వహించిన గ్రూప్ వన్ గ్రూప్ టు పరీక్షల రద్దు కోసం ఆమరణ నిరాహార దీక్షల ద్వారా రద్దు చేయించి వారికి వెన్నుదన్నుగా నిలిచిన నాయకుడు ఆర్ఎస్పి అని గుర్తు చేశారు. తెలంగాణలో ఉద్యోగ నోటిఫికేషన్ల పేరుతో రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన ఘరానా దొంగ,మోసగాళ్ళు ప్రభుత్వంలో ఉన్నారని వీరిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆసరా పెన్షన్లతో పెద్ద కొడుకునని గొప్పలు చెప్పుకునే కేసీఆర్ టీఎస్పీఎస్సీ పరీక్షా పేపర్లను మాత్రం వేల కోట్లకు అమ్ముకున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. జూన్ 11న టీఎస్పీఎస్సీ రెండోసారి నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ సూత్రదారులు ముఖ్యమంత్రి కార్యాలయంలోనే ఉన్నారన్న ఆయన గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరైన వారికంటే కొత్తగా 270 ఓఎంఆర్ షీట్లను అదనంగా ఎలా వచ్చాయో టీఎస్పీఎస్సీ చైర్మన్ సమాధానం చెప్పాలన్నారు.టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డిని,సభ్యులను ప్రభుత్వం తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్1 అభ్యర్థుల కోచింగ్ కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొప్పుల రాంబాబు, మీడియా ఇన్చార్జి పొడుతూరి రవీంద్ర ప్రసాద్ , గోడేటి వెంకటేశ్వర్లు, గాడిద ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా గణేశ్ నిమజ్జన ఏర్పాట్లు

**మున్సిపల్ కమిషనర్ పి. సరస్వతీ**

**తొర్రూర్, విశాల భారతి:** పకడ్బందీగా గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు ఇస్తున్నామని మున్సిపల్ కమిషనర్ సరస్వతీ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ఏర్పాట్లకు అన్ని పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. శోభాయాత్ర జరిగే రహదారులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. శోభాయాత్ర మార్గంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడతామని చెరువులో గుంతలను డోజర్ సాయంతో లెవల్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో టిఎల్ఎఫ్ మీటింగ్ లో మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణకు భర్తను బ్యాంకులు స్టీల్ ప్లేట్స్ వినియోగించాలని స్వయం సహాయక సంఘాలకు జీవనోపాధి కల్పించడం తోపాటు ప్లాస్టిక్ నిషేధించడంలో భాగంగా 16 వార్డులకు నాలుగు వార్డులలో భర్తన్ బ్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేట్ ఫంక్షన్లు సామాజిక మతపరమైన కార్యక్రమాల ద్వారా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా ఈ బ్యాంకు ద్వారా స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు గ్లాసులు గిన్నెలు, స్పూన్లు,భర్తన్ బ్యాంకులో ఉండాలని అన్నారు. లీఫ్ ప్లేట్స్ పేపర్ గ్లాసెస్,జ్యూట్ బ్యాగ్స్ తయారు చేయాలని సూచించారు.ఇలా చేయడం వలన 100 శాతం ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది టీఎల్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణపతి శోభాయాత్ర

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల పట్టణములోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గణపతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలోఅట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు శోభయాత్రలో పాల్గొని ఆటపాటలతో కోలాటాలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డు యాదగిరి గౌడ్, ఉపాధ్యాయులుమల్లేష్,జానకిరాములు,శేఖర్, మొయినుద్దున్,రాము, హుస్సేన్,సత్యం,వరదరాజన్,ఎల్లయ్య,సత్యవతి,పుష్పలత,లావణ్య,అరుణ,శివాని,బాలమణి,రాణి జ్యోతి,జ్యోతి,రజిత,నజీమా, రేఖా,మౌనిక,సౌమ్య,ప్రసన్న, రాధిక,దివ్య, సంధ్య,నేహా తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారుడికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్సీ 'కడియం'

**జఫర్ గడ్, విశాల భారతి :** హనుమకొండలోని తన నివాసం నందు మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్సీ కడియం శ్రీహరి శనివారం జఫర్ గడ్ మండలంలోని ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ గార్లపాటి నీరజారెడ్డి సమీప బంధువు హనుమకొండ మండలం,భవానీ నగర్ కి చెందిన ఎం.స్వప్నకు హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2.50.000 వేల ఎల్ఓసి మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మండల పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు,ఉప సర్పంచ్ కన్నెబోయిన కుమారస్వామి,గౌడసంగం సర్పంచ్ ఎంపెల్లి దర్గయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గబ్బెట చిన్న శివయ్య,అశోక్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించాలి

**చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ల శంకర్**



**చండూర్ , విశాల భారతి:** సెప్టెంబర్ 26న తెలంగాణ తల్లి, వీరనారి సాయుధ రైతాంగ పోరాట యోధురాలు,చాకలి ఐలమ్మ 128వ జయంతిని ప్రతి పల్లె పల్లెనా పండుగలా జరుపుకోవాలని చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ల శంకర్ కోరారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములు ఆగడాలపై విస్నూర్ దేశముఖ్ కి ఎదురొడ్డి నిలిచిన ధీర వనిత చిట్యాల ఐలమ్మ అన్నారు. ఆమె రగిలించిన తిరుగుబాటు విప్లవ జ్వాల తరతరాలకు స్ఫూర్తి అన్నారు. భవిష్యత్ తరాలకు ఆదర్శమైన ఆమె పోరాటంతోనే నాడు వేల ఎకరాల భూ పంపిణీ జరిగిందన్నారు.నేటి యువత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు నడవాలని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ కోసం,తమ హక్కుల కోసం కొట్లాడం న్యాయబద్ధమైన, విలువలతో కుడి ఉన్న గుర్తింపు. సబ్బండ వర్గాలకు.అండగా నిలిచింది.మహిళా చైతన్యానికి, మలిదశ ఉద్యమనికి స్ఫూర్తిగా నిలిచిన.సాయుధ పోరాట ఉద్యమం లో. పేద బడుగు బలహీన వర్గాలకే కాకుండా ఉన్నత వర్గాల్లో ఉన్న పేదలకు కూడా.చాకలి ఐల్లమ్మ స్ఫూర్తిగా నిలిచిందని. వీరనారి ఆశయ సాధన వైపు అన్ని వర్గాలు అడుగు వేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ కొలుకులపల్లి రాధిక కోఆర్డినేటర్లు ఐతరాజు లక్ష్మణ్,పగిళ్ళ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసమే ఉద్యోగాల నోటిఫికేషన్

**ఓయూ విద్యార్థి ఉద్యమ నాయకుడు నవీన్**



**నడిగూడెం, విశాలభారతి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పోటీ పరీక్షలు సక్రమంగా నిర్వహించలేని అధ్వాన స్థితికి ప్రభుత్వం ఎందుకు దిగజారిందని ఓయూ విద్యార్థి నాయకుడు బృందావనపురం గ్రామ వాసి బెల్లం కొండ నవీన్ ప్రభుత్వం ను ప్రశ్నించారు. శనివారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో జేఎన్టీ యూ హెచ్ 22 సార్లు ఎంసెట్ నిర్వహిస్తే ఒకసారి కూడా రద్దు కాలేదని..అదే జేఎన్టీయూ హెచ్ టీఎస్ ఎంసెట్ 3 సార్లు పేపర్లకి లికేజ్, "ఇంటర్మీడియట్ వాల్యుయేషన్ లో "గ్లోబారిన" సమస్త కారణంగా 27 మంది విద్యార్థులు మరణించడం తో పాటు పోటీ పరీక్షలు నిర్వహణలో రాష్ట్రం అన్ని బోర్డులు విఫలం చెందాయని ఆయన ఆరోపించారు. టీఎస్పిఎస్సీ గ్రూప్1,ఏఈఈ, జేఎల్ఎమ్, జూనియర్ అస్టెంట్, మరి కొన్ని పరీక్షలు రద్దు కావడం, 10 రకాల పరీక్షలు పేపర్ లీకేజ్ కావడం తో పరీక్షలు రద్దు చేశారని ఆయన గుర్తు చేశారు.పేపర్ లికేజ్ లు, పరీక్షలు రద్దు చేస్తూ నిరుద్యోగులు మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం ఎలక్షన్ల కోసమే నోటిఫికేషన్లు జారీ చేయడం వాటిని వెంటనే కోర్టుకు పంపడం ఇదేనా..? ప్రభుత్వం చేసే పని అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల మీద కపట ప్రేమ చూపిస్తూ..నిరుద్యోగ జీవితాలతో చలగాటమాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పరీక్ష లకు బయోమెట్రిక్ తీసుకోవకపోవడం, హాల్ టికెట్ నెంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్ ఇవ్వటం వలన అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడం తో నేడు హైకోర్టు టీఎస్పీఎస్సీకి చురకలు అంటించి, రెండో సారి గ్రూప్1 పరీక్ష రద్దు చేయడం వలన ఎంతో మంది అభ్యర్థులు నోటిఫికేషన్ల కోసం కళ్ళు కాయలు కాసేలా చూడడం , చదవడం,కోర్టు మెట్లు ఎక్కడం, రద్దు కావడం ఇక్కడ నిత్యం నూతనంగా జరుగుతుందన్నారు. ఇలాంటి పరిస్థితులే మరల పునరావృతం అయితే 14 ఎఫ్ లాంటి పెద్ద పెద్ద ఉద్యమాలు తెలంగాణ రాష్ట్రంలో పుడుతాయని ఆయన ప్రభుత్వం ను హెచ్చరించారు.



## బొమ్మనపల్లి వినాయక మండపం వద్ద అన్నదానం

**అన్నదానం ఏర్పాటు చేసిన మౌనిక చక్రధర్**

**చిగురుమామిడి,విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మౌనిక చక్రధారి దంపతులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన సామాజిక సేవకురాలు కొంకటీ మౌనికచక్రధారి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మౌనిక చక్రధారి దంపతులు భవిష్యత్తులో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని,పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత కొంకటి అద్వైత భూషణ్, సీనియర్ జర్నలిస్ట్ కొంకట బాలయ్య స్వరూప,కొంకటి విజయ్ నిరోష,కొంకట వెంకటస్వామి,కళ్యాణి,మిట్టపల్లి ఆదర్శ్,వార్డు సభ్యురాలు,కొంకట రజిత,సమ్మరావు,అంబేద్కర్ సంఘం నాయకులు,కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు

**నార్కట్ పల్లి,విశాలభారతి:** నార్కట్ పల్లి మండలం గోపలాయపల్లి గ్రామంలో శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం లో శనివారం రోజు పలు అభివృద్ధి పనులను దేవాదాయ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపము, కాలక్షేప మటము నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి అంబటి నాగిరెడ్డి ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సీఎం కేసీఆర్ పాలనలోనే క్రీడలకు ప్రాధాన్యం

**తొర్రూరు, విశాల భారతి:** సీఎం కేసీఆర్ పాలనలోనే క్రీడలకు ప్రాధాన్యం దక్కుతుందని *జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 67వ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. 33 జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలను జెడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, మునిసిపల్ చైర్మన్ రామచంద్రయ్యలు ప్రారంభించారు. ఎస్ జీ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో క్రీడలతో మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాపోటీల్లో గెలుపు, ఓటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలి తప్ప ఓడినవారు నిరుత్సాహపడకుండా మరో గెలుపునకు ప్రయత్నించాలని సూచించారు. యువత క్రీడా స్ఫూర్తిని పెంచుకుని సరైన మార్గంలో నడవాలన్నారు. ఆట స్థలాలు లేక క్రీడలు కనుమరుగవుతున్న తరుణంలో సీఎం కేసీఆర్ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయించారని, దాంతో క్రీడాకారులు ప్రాక్టీస్ చేసుకునే అవకాశం కలిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మెరిట్ ఉన్న వారికి స్పోర్ట్స్ కోటాలో ప్రాధాన్యం ఇస్తుండడంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రస్తుతం రెజ్లింగ్‌గా చెప్పుకుంటున్న కుస్తీ పోటీలకు పల్లెల్లో విశేష ఆదరణ ఉందని, ప్రసుత్తం ఎన్ని కొత్తకొత్త ఆటలు పుట్టుకొచ్చినప్పటికీ పల్లె ప్రజలకు కుస్తీ పోటీలపై ఉన్న మక్కువ మాత్రం తగ్గలేదన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము, షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చెదుపల్లి ఐలయ్య,పేట అధ్యక్షుడు కొమ్ము రాజేందర్, కార్యదర్శి విజయ్ చందర్, హెచ్ఎం జె. లక్ష్మీనారాయణ, టోర్నమెంట్ అబ్జర్వర్ కట్ట శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డి,నాగయ్య, సతీష్, రాజేందర్, రవికుమార్, బిక్షపతి, కొమ్ము శంకర్, విజయ్, చందర్, సునీల్ ,వీరభద్రం, నాగేశ్వర్, రమ, జ్యోతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులని సన్మానించిన ఎమ్మెల్యే భగత్

**హాలియా, విశాల భారతి :** గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జున సాగర్ నియోజకవర్గస్థాయి లో ఉత్తమ సేవలందించిన 200 మంది ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉపాధ్యాయులకు నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్ లో నోముల ఎన్ఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి మెమొంటో మరియు ప్రశంస పత్రాన్ని అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని తన తండ్రి నోముల నర్సింహయ్య ఆశయ సాధన కోసం పేద విద్యార్థులను తీర్చి దిద్దిన అధ్యాపకులను గౌరవించుకున్నప్పుడే వాళ్లకు గౌరవం ఇచ్చినట్లు అవుతుందనే నమ్మకంతో ఉపాధ్యాయులను సన్మానించుకోవడం జరిగిందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జడ్పీటీసీ అబ్బిడి కృష్ణా రెడ్డి, ఎంపీపీ బొల్లం జయమ్మ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్ణ బ్రహ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ లు సురభి రాంబాబు, కాశీం, పిఆర్టీయు నియోజకవర్గ ప్రతినిధి మంచికంటి మధు, విపియార్టియు కృష్ణా రెడ్డి, టిపీ యుఎస్ గుర్రం ప్రభాకర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మహిళా ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా పక్షపాతి ప్రధాని మోడీ

**తొర్రూరు, విశాల భారతి:** మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభలు బిల్లు ఆమోదం పొందడం పై హర్షం వ్యక్తం చేస్తూ తొర్రూరు పట్టణంలో బీజేపీ మహిళా మోర్చా తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా తొర్రూరు అర్బన్ మండలం అధ్యక్షురాలు పల్లె రజిత మాట్లాడుతూ.. గత డెబ్బై ఏళ్ళుగా మహిళా బిల్లు విషయంలో నాన్చివేత ధోరణి అవలంభించి గత ప్రభుత్వాలు మహిళా లోకాన్ని మోసం చేశాయని ఆరోపించారు.ప్రదాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో నేడు మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టడం ఉభయ సభలు భారీ మెజారిటీతో ఆమోదించడం మహిళా లోకానికి మోడీ గారి కానుకగా అభివర్ణించారు.నరేంద్ర మోడీ గారి తోనే మహిళా సాధికారత సాధ్యం అని తెలిపారు.మహిళలను కేవలం వంటింటి కే పరిమితం చేయాలనుకునే రుహానా పార్టీలకు ఈ మహిళా బిల్లు చెంపపెట్టు అని తెలిపారు.మహిళా భిల్లును అడ్డుకున్న కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలే నేడు గప్పాలు కొట్టుకోవడం సిగ్గు చేటని తక్షణమే ఆ పార్టీ లు మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు .ఈ మహిళా బిల్లు భారత రాజకీయ చరిఉసువర్ణాక్షరాలతో లిఖించదగినదని కొనియాడారు.భారత మహిళా లోకం యావత్తూ ఇంతటి గొప్ప కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి మహిళలు అన్ని రంగాల్లో ముందుండే విధంగా క్రృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ గారి కి అండగా నిలిచి మద్దతు తలిపాలని కోలారు. దేశంలో మహిళా నాయకత్వం పార్లమెంట్ , అసెంబ్లీ లో పెరిగి మహిళాభ్యుదయం తోనే దేశాభివృద్ధి అని తెలిపారు. లక్ష్మీ, రజియా, రామతార, ఉమ, యశోద, అంజమ్మ, యమున, సరస్వతీ, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ కార్యకర్తలకేనా పథకాలు.. పేదలకివ్వరా?

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టి పెళ్లి సైదులు**

**మోతె, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన దళిత బంధు, బీసీ బంధు, పింఛన్లు, మైనార్టీ బంధు, గృహలక్ష్మీ, డబల్ బెడ్ రూమ్ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరియైన పద్ధతి కాదని అధికారం పార్టీ నేతలు తప్పుడు ఆలోచనను మానుకోవాలని లేనియెడల ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు హెచ్చరించారు. శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ముందు అర్హులైన పేదలందరికీ దళిత బంధు, బీసీ రుణాలు, గృహలక్ష్మిఇండ్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు, ఇవ్వాలని అధికార పార్టీ కార్యకర్తలకే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు మొత్తం బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చుకునే విధానాన్ని మార్చుకొని అర్హులైన పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు వస్తే గ్రామంలోని అన్ని పార్టీల పెద్దలందరూ కూర్చొని అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేసే వారిని, కానీ నేడుబిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ లో ఆర్థికంగా స్థిరపడినవారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారు.నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, నాగం మల్లయ్య, బానోతుల లచ్చిరాం, చర్లపల్లి మల్లయ్య, బూడిద లింగయ్య,కొండ భాస్కర్,నాయకులు ములుకూరి మణెమ్మ, తురక నాగమ్మ, చర్లపల్లి యాదమ్మ, రాంజీ, బానోతు వెంకన్న, బాలాజీ నాయక్, చంటి, బానోతు వెంకన్న, గుగులోతు రామ తదితరులు పాల్గొన్నారు.





# అక్క కూలీకెళ్తేనే.. చెల్లి చదువుకెళ్లేది..

- **20 ఏండ్లకే అమ్మ, నాన్ననీ కోల్పోయారు..**
- **దళిత బంధు కోసం సీఎం కేసీఆర్‌కు ఉత్తరం**
- **ఎమ్మెల్యే కిశోర్ కుమార్ కి వినతిపత్రం అందజేత**

**నాగారం, విశాలభారతి:** తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నాగారం మండలం ఈటూర్ గ్రామం ప్రజలంతా ఒకే తాటిపై వచ్చి అనాథ అక్క చెల్లెలకి దళిత బంధ్ ఇవ్వాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లల పరిస్థితులు ఎంత అభద్రతతో కూడుకున్నాయో మనందరికీ తెలుసు. ఏ అర్ధరాత్రి సమయంలోనో కడుపునొప్పి వస్తే నిద్రలేపితే గుండెలకు అద్దుకోవడానికి వాళ్ళకి అమ్మ,నాన్న లేరు.అమ్మ ఉండగానే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికి పరిమితమైన నాన్న, మంచంలో ఉండగానే అమ్మ రొమ్ము క్యాన్సర్ తో చనిపోయింది.అమ్మ చనిపోయిన ఐదేళ్లకే నాన్న కూడా చనిపోయాడు.ఇంతటి గుండె కోతని ఇద్దరు 20 ఏళ్ళ లోపు అక్కచెల్లెళ్ళు ఇప్పుడు అనుభవిస్తున్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నాగారం మండలం ఈటూరు గ్రామం ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వంగూరి సంధ్య (20) వంగూరి దివ్య (18) . అమ్మ వంగూరి రేణుక 2016లో రొమ్ము క్యాన్సర్ తో తన కన్న పిల్లలకు దూరమైంది.ఆ గుండె బాదని భరిస్తూనే తన పనులు కూడా తాను చేసుకోలేని నాన్నని సాదుకుంటూ వచ్చారు.రెక్కలు తప్ప ఆస్తులు లేని ఆ ఆడపిల్లల కుటుంబం గడవాలి అంటే అందులో వంగూరి సంధ్య తన తండ్రి కోసం తన చెల్లి చదువు కోసం ఎంతో ప్రతిభ కలిగిన సంధ్య ఇంటర్లో 811 మార్కులు సాధించి కూడా తన కుటుంబం కోసం చదువును వదిలేసింది.పుస్తకాలు వదిలి మట్టిని ముద్దాడింది.తరగతి గదిలో తన తోటి విద్యార్థులతో ఆడుతూ పాడుతూ నవ్వుతూ తన విద్యార్థి దశని కొనసాగించాల్సిన సంధ్య తన తల్లి వయసు ఉన్న అమ్మ అక్కలతో నాట్లు వేస్తూ కలుపుతీస్తుంది.ఇలా తన చదువుని త్యాగం చేసి కూలి పనులు చేస్తూ తన చెల్లిని చదివిస్తూ తన తండ్రిని కూడా సాదుకుంటూ వచ్చింది.కానీ ఆ తండ్రి కూడా 06 ఆగస్టు 2023న చనిపోయాడు. కుటుంబ పెద్ద కండ్ల ముందు ఉన్నాడన్న ధైర్యం కూడా చచ్చిపోయింది. ఇక ఆ అక్క చెల్లెళ్ల గోస ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే గుండెను పిండేస్తున్నట్లుంది. సంధ్య ఒక్కతే పని చేస్తే ఏ రోజు కూలీ ఆ రోజుకే సరిపోతుంది .అట్లాంటి వాళ్ల దగ్గర చిల్లీ గవ్వ కూడా లేదు. కండ్ల ముందు కన్న తండ్రి శవం ఉంది. గుండెలు పగిలేలా ఏడవడం తప్ప వాళ్ళు చేసేది ఏమీ లేదు. వాళ్లు ఏడుపు చూసి ఊరంతా కంట నీరు పెట్టారు.మానవత్వం ఉన్న కొంతమంది గ్రామస్తుల ఆర్థిక సహకారాలతో తండ్రి దహన సంస్కారాలు చేశారు. సంధ్య కూలీ పనులకి వెళ్తూ చెల్లి దివ్య నీ చదివిస్తుంది. అందరిల తాము అడుతు పాడుతూ ఉండలేని స్థితినీ తలుచుకొని రోజు ఏడుస్తున్నారు.ఇంత చిన్న తనంలోనే అమ్మను నాన్ననీ కోల్పోయిన తమకు దిక్కు ఎవరని అడుగుతున్నారు. ఏ దిక్కులేని తమకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దదిక్కు కావాలని 13 సెప్టెంబర్ 2023 న పోస్ట్ కార్డు ద్వారా కేసీఆర్ ఉత్తరం పంపారు.తన చెల్లి చదువుకి వాళ్ళిద్దరి జీవనానికి కెసిఆర్ ఆదుకుని అండగా ఉండాలని వేడుకుంటున్నారు. దళిత అభ్యున్నతి కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం తమకి కేటాయిస్తే తన చెల్లి చదువుకు తమ కడుపులో నాలుగు మెతుకులు పోవడానికి తాము తమ కాళ్లపై తమ నిలబడి బతకడానికి స్వయం ఉపాధిం చుకోవడానికి దళిత బంధు పథకం ఒక యూనిట్ ని మంజూరు చేయాలని సంధ్య వేడుకుంటుంది. కెసిఆర్ కి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరం పంపిన మరుసటి రోజు 14 సెప్టెంబర్ 2023న తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు హైదరాబాదులోని ఆయన నివాసంలో స్వయంగా కలిసి వినతిపత్రంతో పాటు దళిత బంధు పథకం దరఖాస్తును కూడా ఎమ్మెల్యేకి అందజేసి తమగోడును అక్కచెల్లెళ్లు చెప్పుకున్నారు. ఎమ్మెల్యే కూడా తప్పకుండా దళిత బంధు పథకం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు .వాళ్ల సొంత గ్రామం అయిన ఈటురు గ్రామంలో మెజార్టీ కుటుంబాలు ఈ అనాథ అక్కాచెల్లెళ్లకు దళిత బంధు రావాలని కోరుకుంటున్నారు. ఏ దిక్కులేని అనాథలకు దళిత బంధు పథకం కేటాయించి స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కేసీఆర్ వాళ్లకి పెద్దదిక్కు అయితారో లేదో వేచి చూడాల్సిందే.. ప్రభుత్వ పెద్దలు స్పందించి ఈ అక్కచెల్లెళ్లకు దళిత బంధు తో పాటు ప్రభుత్వం నుంచి అందే సహాయ సహకారాలు అందించాలి.



## వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

**ఏసీపీ మొగులయ్య**

చౌటుప్పల్, విశాలభారతి : చౌటుప్పల్ పట్టణంలో గల గాంధీ పార్క్ మరియు రామ్ నగర్ లో గల గణేష్ విగ్రహాల వద్ద ఏసీపి మొగులయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాల వద్ద కమిటీ వారు తగిన సూచనలు పాటిస్తూ వినాయక నిమజ్జనాలు చేయాలన్నారు మరియు భక్తులు వినాయక విగ్రహాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ దేవేందర్ నిర్వహణ కమిటీ గుజ్జుల సురేందర్ రెడ్డి తాండూరు పరమేష్ అన్నమోను గోవిందరాజు కంచర్ల గోవర్ధన్ రెడ్డి జక్కిర్తి శేఖర్ చెవగోని వెంకటేష్ చెరుకు శ్రీనివాస్ లింగస్వామి మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు అసలైన లబ్ధిదారులకు ఇవ్వాలి

**సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి**

**చౌటుప్పల్, విశాల భారతి:** చౌటుప్పల్ మండలంలోని మందోల్లగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెడుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం, గృహాలక్ష్మి, బీసీ లోన్లు దళిత బంధు లాంటి పథకాలు గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి సరియైన లబ్ధిదారులకు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ పథకాలన్నీ గ్రామసభల ద్వారా ఎంపిక చేయకుండా వారి అనుచరకులు ఇవ్వాలని చూస్తున్నారు అదేవిధంగా ఇప్పటికీ అనేక మంది అర్హులు రేషన్ కార్డుల కోసం జైల కోసం డబుల్ బెడ్ రూమ్ ల ఇండ్ల కోసం కోసం ప్రభుత్వం వాటి దృష్టి పెట్టకుండా తిరుగుతుంది అని అన్నారు ప్రభుత్వం ప్రకటించిన సామాజిక తరగతుల లోన్లు,దళిత బంధు వంటి పథకాలు అర్హులకు అందకుండా పక్కదారి పడుతున్నాయని వెంటనే లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి వారికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ గడ్డం వెంకటేష్ శాఖ కార్యదర్శి చిన్నబోయిన వెంకటేష్ శేఖర్ శ్రీనివాస్ రెడ్డి లింగస్వామి లక్ష్మారెడ్డి సాలయ్య లక్ష్మయ్య అంజయ్య శ్రీశైలం పాల్గొన్నారు.



## గణేశ్ మండపాలను సందర్శించిన డాక్టర్ అంజి యాదవ్

**మోతె , విశాల భారతి:** మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ యూత్ గణేష్ యూత్ ఎస్సీ కాలనీ రెడ్ బుల్స్ యూత్ మరియు మండల పరిధిలోని సిరికొండ బురకచర్ల సర్వారం రామపురం తండా రంగాపురం తండా గ్రామాలలో గణేష్‌మండపాలను సందర్శించిన ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన డాక్టర్ అంజి యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసుకున్న గణేష్‌మండపాల కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ నవరాత్రి ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జరుపుకోవాలని అన్నారు.గణేష్ నిమజ్జనం సమయంలో అధికారుల సలహాలు సూచనల మేరకు నిమజ్జనాలు జరుపుకోవాలని కమిటీ సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ మోతె యూత్,గణేష్ యూత్ ఎస్సీ కాలనీ,రెడ్ బుల్స్ యూత్,గణేష్ ఉత్సవ కమిటీ బురకచర్ల,శ్రీరామ్ యూత్ సర్వారం,వినాయక ఉత్సవ కమిటీ రామాపురం తండా,టీటీడీ యూత్ రంగాపురం తండా యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నిగ్రామాల అభివృద్ధే నా లక్ష్యం

**మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**చౌటుప్పల్, విశాల భారతి:** చౌటుప్పల్ మండలంలోని ఎస్ సిలింగోటం గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా ఆ గ్రామంలో సుమారు 1 కోటి 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్, బీసీ కమ్యూనిటీ హాల్ లకు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లోని ప్రతి గ్రామం అభివృద్ధియే నా లక్ష్యం అని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తుందని తెలంగాణ అభివృద్ధికి ఒక కేసీఆర్ తోటి సాధ్యమవుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఢిల్లి మాధవరెడ్డి అంజయ్య గౌడ్ బొడిగి అంజయ్య గౌడ్ పిట్టల శంకరయ్య బాత్రాజ్ మహేష్ పకీర్ యాదయ్య లింగస్వామి వెంకటేష్ ఢిల్లీ జనార్ధన్ రెడ్డి అశోక్ రమేష్ మహేందర్ నాథ్ నవీన్ శ్రీను నాగరాజు శంకరయ్య పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పూస బాలకిషన్

**రామన్నపేట, విశాల భారతి:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పూస బాలకిషన్ ఇటీవలే బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఉన్నారు కాగా శనివారం రోజున ఢిల్లీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు నకిరేకల్ నియోజకవర్గం కి కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేస్తానని తెలిపారు.



## పాలేరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీకి నేను సిద్ధం

**తిరుమలాయపాలెం, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ ఇటీవల తుక్కుగూడ విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన కాంగ్రెస్ అభయ హస్త ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు గ్రామ గ్రామం తిరుగుతున్న రామ సహాయం మాధవరెడ్డి పిండిప్రోలు గ్రామంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు, వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలు ఎంతో ఆసక్తితో ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఆమె అన్నారు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇస్తే పాలేరు నుంచి పోటీకి సిద్ధంగా ఉన్నానని ఆమె ఈ సందర్భంగా అన్నారు మా మామగారైన రామ సహాయం భుజంగ రెడ్డి, సుమారు నాలుగు దశాబ్దాల పైగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారని తుది శ్వాస వరకు ఆయన కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని ఆయన వారసత్వాన్ని పాటిస్తూ మేము కూడా అదే బాటలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను జనాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని కాంగ్రెస్ పార్టీకి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ ప్రభుత్వం తో కోట్ల రూపాయలు అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాల్లో పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పాలేరులో ఒక మహిళగా స్థానిక వారసురాలిగా ఉన్నానని అవకాశమిస్తే పాలేరుని గెలిపించి సోనియాగాంధీకి కానుక ఇస్తామని అన్నారు, డివిజన్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు చామకూరి శ్రీనివాస్, ఉల్లోజు తిరుమలేష్, రావూరి యాకయ్య, దొడ్డ గురవయ్య, బాజా సత్యనారాయణ, నిరుడు లాజరస్, జాల కిరణ్, గుగులోతు వీరన్న, ఎస్.కె మదర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో 'నవరాత్రులు' జరుపుకోవాలి

**– మఠంపల్లి ఎస్సై సీహెచ్ బాలకృష్ణ**



**మఠంపల్లి, విశాల భారతి :** మఠంపల్లి మండల భక్తులు గణేష్ ఉత్సవాలు జరుపుకునే ప్రశాంత వాతావరణం లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని,ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని మఠంపల్లి ఎస్సై సిహెచ్ బాలకృష్ణ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎస్పీ, సీఐ ల ఆదేశానుసారం నవరాత్రి ఉత్సవాల నిర్వహణ నిమజ్జన ఏర్పాట్లపై తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఉత్సవ కమిటీ సభ్యులు సంబంధిత అధికారులను సంప్రదించి వారికి సహకరించి భక్తులకు గాని,వినాయక మండల ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు గానీ ,ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలోని మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్ రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అధికారులు మండపాల్లో 24 గంటలు ఆడిట్ నిర్వహించాలని విద్యుత్ తీగలు తగలకుండా ఎత్తు తక్కువగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తి పాటలు మాత్రమే వినిపించాలని మతాల,వర్గాల మనోభావాలను గౌరవించాలని, ఈ విషయాన్ని అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అర్థం చేసుకొని అప్రమత్తంగా ఉండాలని కనీస భాధ్యతలు వహించాలంటూ వారు సూచించారు. నవరాత్రి ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాలకు వెళ్లవద్దని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అందించే స్వామివారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు ఇబ్బంది కలుగకుండా నడుచుకోవాలని వారికి శతవిధాలుగా సహకరించాలని వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ లను వినియోగించుకోవాలని, ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పర్యావరణ ప్రదేశాలను పరిశుభ్రంగా చూసుకోవాలని ఆయన కోరారు. గణేశుని నిమజ్జనానికి బైక్ లా మీద గాని, ట్రాక్టర్ లో గాని వచ్చేవారు మరియువెహికల్ డ్రైవ్ చేసేవారు మద్యం సేవించి నడుపరాదని ఆయన సూచించారు.



## 'యానిమల్'నుంచి గీతాంజలిగా రష్మిక మందన్న

అర్జున్ రెడ్డితో తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించి, తర్వాత 'కబీర్ సింగ్' రీమేక్ తో హిందీ ప్రేక్షకులను అలరించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా.. దేశవ్యాప్తంగా సినీ ప్రియుల కోసం మునుపెన్నడూ లేని విధంగా ఓ యాక్షన్ చిత్రాన్ని సిద్ధం చేస్తున్నారు. రణబీర్ కపూర్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్ర 'యానిమల్' డిసెంబర్ 1న విడుదలకు సిద్ధమవుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా, సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఇంతకుముందు రణబీర్ కపూర్ ఫస్ట్ లుక్, ప్రీ-టీజర్‌ను రిలీజ్ చేసిన మేకర్స్ ఇప్పుడు ఈ చిత్రంలో రణబీర్ కు జోడిగా నటించిన నేషనల్ క్రష్ రష్మిక మందన్న క్యారెక్టర్ పోస్టర్ ని విడుదల చేశారు. రష్మికను గీతాంజలిగా పరిచయం చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది. చీర కట్టులో అందమైన చిరునవ్వుతో మెరిసింది రష్మిక. ఆమె నుదిటిపై బొట్టు మరింత ఆకర్షణను జోడిస్తుంది. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్ లాగానే యానిమల్ కూడా సందీప్ రెడ్డి వంగా మార్క్ అద్భుతమైన ప్రేమకథ వుంటుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'యానిమల్' టీజర్ సెప్టెంబర్ 28న విడుదల కానుంది.ఈ గ్రాండ్ వెంచర్ వెనుక ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్ వున్నారు. అనిల్ కపూర్, బాబీ డియోల్, త్రిప్తి డిమ్రీ.. భారీతారాగణం ఈ సినిమాటిక్ మాస్టర్‌పీస్ లో వుంది. ప్రేక్షకులకు విజువల్, ఎమోషనల్ ట్రీట్ ని అందించనుంది.

## చంద్రముఖి 2 ఆడియెన్స్‌ని మెప్పిస్తుంది



స్టార్ కొరియోగ్రాఫర్, యాక్టర్, ప్రొడ్యూసర్, డైరెక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ మూవీ 'చంద్రముఖి 2'. అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రాన్ని సీనియర్ డైరెక్టర్ పి.వాసు తెరకెక్కించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా మూవీగా సెప్టెంబర్ 28న ఈ సినిమా విడుదలవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో 'చంద్రముఖి 2' చిత్రాన్ని శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ఈ సినిమా నుంచి సెకండ్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో... రాఘవ లారెన్స్ మాట్లాడుతూ ''వాసుగారు 'చంద్రముఖి 2' మూవీ చేస్తున్నామని అనౌన్స్ చేయగానే రజినీకాంత్‌గారితో చేస్తున్నారేమోనని అనుకున్నా. ఆయనతో ఫోన్ చేసి మాట్లాడితే రజినీగారు బిజీ షెడ్యూల్ వల్ల చేయటం లేదు మరో హీరోతో చేయాలనుకుంటున్నానని అన్నారు. సరే కథ ఎప్పుడు చెబుతారని అనగానే సాయంత్రం కలవమని అన్నారు. నేను వెళ్లగానే ఆయన కథ చెప్పారు. నాకెంతో నచ్చింది. కచ్చితంగా సినిమా మీ అందరినీ మెప్పిస్తుందని అనుకుంటున్నాను. కంగనా రనౌత్ వంటి పెద్ద స్టార్‌తో నటించటం లక్కీ. చక్కగా కలిసిపోయి నటించారు. చంద్రముఖి పాత్రలో భయపెట్టారు. వాసుగారితో ఇది వరకు శివలింగ అనే సినిమా చేశాను. ఆ సినిమాకు పూర్తి భిన్నంగా 'చంద్రముఖి 2' చేశాం. సెప్టెంబర్ 28న మూవీ రిలీజ్ అవుతుంది'' అన్నారు.

## 'ఆకాశం దాటి వస్తావా' నుంచి మ్యూజికల్ మెలోడీ

'బలగం' వంటి సినిమాతో సరికొత్త హిస్టరీని క్రియేట్ చేసిన నిర్మాణ సంస్థ దిల్ రాజు ప్రొడక్షన్స్. ఇప్పుడు ఈ ప్రొడక్షన్ హౌస్ నుంచి వస్తోన్న మరో చిత్రం 'ఆకాశం దాటి వస్తావా'. ప్రముఖ కొరియోగ్రాఫర్ యష్ ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. కామ్రేడ్ ఇన్ అమెరికా ఫేమ్.. మలయాళ నటి కార్తీక మురళీధరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'ఆకాశం దాటి వస్తావా' చిత్రంతో శశి కుమార్ ముతులూరి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇదొక మ్యూజికల్ డాన్స్ బేస్డ్ లవ్ స్టోరి. రీసెంట్‌గా విడుదలైన ఈ సినిమా టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి 'ఉన్నానో లేనో..' అనే బ్యూటీ ఫుల్ మెలోడీ సాంగ్‌ను రిలీజ్ చేశారు. పాట అందరినీ ఆకట్టుకుంటోంది. మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ తన అద్భుతమైన గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. పాట మనసుని ఆహ్లాదంగా తాకే చిరుగాలిలా ఉంది. హీరోయిన్ని చూసిన హీరో తొలి చూపులోనే ప్రేమిస్తాడు. పార్టీలో ఆమెకు తనని తాను పరిచయం చేసుకుంటాడు. హీరో హీరోయిన్ల మధ్య కనిపిస్తోన్న బ్యూటీఫుల్ కెమిస్ట్రీ.. మ్యూజికల్ సాంగ్‌కి తగినట్లు వారిద్దరూ డాన్స్ చేసే తీరు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.





## గీతాంజలి ఈజ్ బ్యాక్

టాలీవుడ్ హిస్టరీలో అంజలి నటించిన `గీతాంజలి` సినిమాను అంత తేలిగ్గా ఎవరూ మర్చిపోలేరు. అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్న `గీతాంజలి` సినిమాకు సీక్వెల్ సిద్ధమైంది. ప్రతీకార జ్వాలతో మళ్లీ వచ్చేస్తోంది గీతాంజలి అంటూ `గీతాంజలి` సీక్వెల్ గురించి అనౌన్స్ చేశారు మేకర్స్. `గీతాంజలి మళ్లీ వచ్చింది` అనే పేరుతో సినిమాను తెరకెక్కిస్తున్నారు. వెన్నులో వణుకు తెప్పించే స్పైన్ చిల్లింగ్ ప్రాజెక్ట్ అంటూ థ్రిల్లింగ్ అనౌన్స్ మెంట్ ఇచ్చేశారు మేకర్స్. `గీతాంజలి మళ్లీ వచ్చింది` సినిమా షూటింగ్ ఇవాల్టి నుంచి మొదలైంది. కోన వెంకట్ సగర్వంగా సమర్పిస్తున్న సినిమా `గీతాంజలి మళ్లీ వచ్చింది`. ఎంవీవీ సినిమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి. అచ్చ తెలుగు అమ్మాయి అయినా ప్యాన్ ఇండియా రేంజ్‌లో మెప్పిస్తున్న అంజలి నటిస్తున్న 50వ సినిమా ఇది. ఎంవీవీ సత్యనారాయణ, జీవీ నిర్మిస్తున్నారు. ఓ పాడుబడ్డ బంగ్లా ప్రాంగణంలో అటుగా తిరిగి కూర్చుని ఉన్న అమ్మాయితో పోస్టర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తూ, ఆకట్టుకుంటోంది. `గీతాంజలి మళ్లీ వచ్చింది` సినిమా ముహూర్తపు సన్నివేశానికి రామచంద్ర క్లాప్ కొట్టారు. సినిమా స్క్రిప్ట్‌ని ఎంవీవీ సత్యనారాయణ, కోన వెంకట్ సంయుక్తంగా డైరక్టర్ శివ తుర్లపాటికి అందజేశారు.



## మిషన్ సి 1000 సినిమా ఫస్ట్ లుక్

ఎస్ వి క్రియేషన్ పతాకంపై తేజేశ్వర్ కథానాయకుడిగా నటిస్తూ దర్శకత్వం వహించిన ''మిషన్ సి 1000'' సినిమా ఫస్ట్ లుక్ ను కాశ్మీర్ ఫైల్స్ నిర్మాత అభిషేక్ అగర్వాల్ ఆవిష్కరించారు. తెలుగు, హిందీ భాషల్లో నిర్మించిన ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని , ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. శ్రీధర్ ఆత్రేయ సంగీతం సమకూర్చిన ఈ సినిమాలో మొత్తం మూడు పాటలు ఉన్నాయి. హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడిపై చిత్రీకరించిన పాట ఈ సినిమాలో హైలెట్ గా నిలుస్తుందని నటుడు, దర్శకుడు తేజేశ్వర్ ఆశాభావం వ్యక్తం చేశారు . ప్రముఖ నిర్మాత, జాతీయ అవార్డు నిర్మాత అభిషేక్ అగర్వాల్ మా సినిమా ఫస్ట్ లుక్ ను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా అభిషేక్ అగర్వాల్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తేజేశ్వర్ అన్నారు. బెంగళూరుకు చెందిన ప్రగ్య నయన్ హీరోయిన్ గా నటించింది. ఆరాధ్యదేవుడు రాముడిపై చిత్రీకరించిన పాటను త్వరలోనే విడుదల చేస్తామని నిర్మాత టి. విరాట్ అండ్ సుహాసిని తెలిపారు. త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని టి.విరాట్ అండ్ టి.శౌర్య అన్నారు.

## జోరుగా హుషారుగా యువరాణి లిరికల్ వీడియో



బేబి చిత్రంతో కథానాయకుడిగా ప్రేక్షకుల హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాందించుకున్న విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా. పూజిత పొన్నాడ కథానాయిక. అను ప్రసాద్ దర్శకుడు. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్‌పీ పతాకంపై నిరీష్ తిరువిధుల నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ ఫ్యామిలీఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం నుంచి ఓ లవ్‌మెలోడీ లిరికల్ వీడియోను హీరో శ్రీవిష్ణు విడుదల చేశారు. ఓ కలలా...నువ్వలా.. నిజమయ్యావే నువ్వు బంగారు బొమ్మ యువరాణి యువరాణి అంటూ కొనసాగే ఈ పాటను సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి రచించగా, రఘు మాస్టర్ కొరియోగ్రఫీలో విరాజ్ అశ్విన్, పూజితలపై చిత్రీకరించారు. ఆర్మన్ మాలిక్, నవ్యస మీర ఈ పాటను ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీవిష్ణు మాట్లాడుతూ ఈ చిత్రం సాంగ్ చూస్తుంటే ఇదొక జెన్యూన్ లవ్ ఎంటర్‌టైనర్‌లా అనిపిస్తుంది. సాంగ్ చాలా బాగుంది. సినిమా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ ఈ సాంగ్ చాలా క్యాచీగా వుంది. కొత్తదనంతో కూడిన కథతో ఓ లవ్‌ఎంటర్‌టైనర్‌లా దర్శకుడు ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. తప్పకుండా ఈ చిత్రం నా కెరీర్‌కు మరో మంచి సక్సెస్‌ఫుల్ చిత్రమవుతుంది అన్నారు.

## ఐశ్వర్య లక్ష్మికి 3.1 మిలియన్ ఫాలోవర్స్

సౌత్ లో హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అందాల భామ ఐశ్వర్య లక్ష్మి. ఈ మలయాళీ భామ నటిగా కెరియర్ మొదలు పెట్టింది కూడా మాతృభాషలోనే. తరువాత కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి అక్కడ సక్సెస్ ఫుల్ హీరోయిన్ గా ఎదిగింది. మణిరత్నం పొన్నియన్ సెల్వన్ సిరీస్ లో ఇంటరెస్టింగ్ రోల్ లో ఈ బ్యూటీ నటించింది. ఆ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. తెలుగులో కూడా మట్టికుస్తీ, గాడ్సే, అమ్ము లాంటి చిత్రాలలో నటించి మెప్పించింది. నటిగా విమర్శకుల ప్రశంసలు సైతం ఈ భామ సొంతం చేసుకుంటుంది. రీసెంట్ గా వచ్చిన దుల్కర్ సల్మాన్ కింగ్ ఆఫ్ కోతా సినిమాలో ఆమె నటించింది. ఐశ్వర్య లక్ష్మి సోషల్ మీడియాలో మంచి యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తనకి సంబందించిన ఫోటోలని, అప్డేట్స్ ని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. ఏం చెప్పారంటే ఇన్ స్టాగ్రామ్ లో ఈమెకి 3.1 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. దీంతో ఆమె ఎలాంటి ఫోటో షేర్ చేసిన క్షణాల్లో వైరల్ అయిపోతుంది. తాజాగా ఐశ్వర్య లక్ష్మి వైట్ కలర్ కాస్ట్యూమ్స్ లో హాట్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఇప్పుడు ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. వీటిని రెండు లక్షలకి పైగా నెటిజన్లు లైక్ చేయడం విశేషం. ఈ లుక్ లో ధవళ వస్త్రాలు ధరించిన దేవకన్యలా ఐశ్వర్య లక్ష్మి ఉండటం విశేషం. ఈ మధ్యకాలంలో గ్లామర్ పరంగా కూడా ఆమె హద్దులు చెరిపేసింది.రెగ్యులర్ గా డిఫరెంట్ కాస్ట్యూమ్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. తనని తాను షోకేస్ చేసుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ ఫోటోలకి విపరీతమైన రెస్పాన్స్ వస్తోంది. తెలుగులో సక్సెస్ కావడానికి ఐశ్వర్య లక్ష్మి వెయిట్ చేస్తోంది. సరైన బ్రేక్ ఇచ్చే కమర్షియల్ మూవీ చేయాలని చూస్తోంది. మరి అలాంటి ఆఫర్ ఎప్పుడు వస్తుందనేది చూడాలి. తెలుగులో ఛాన్స్ లు రాకపోయిన తమిళ, మలయాళీ భాషలలో మాత్రం ఐశ్వర్య లక్ష్మికి ఆఫర్స్ మెండుగానే వస్తున్నాయి.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.